18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 27 అక్టోబర్ 2024 | పేజీలు 11

## టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన పులివర్తి సుధారెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పదిపుట్లబైలు పంచాయతీ, కొండకింద పల్లిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి, టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి చేతుల మీదుగా స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. మొదటిసారిగా పదిపుట్లబైలు పంచాయతీలో ప్రవేశపెట్టిన శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముందుగా లక్ష రూపాయలు కట్టి శాశ్వత సభ్యత్వం పులివర్తి సుధా రెడ్డి నమోదు చేసుకున్నారు. ముందుగా గ్రామానికి చేరుకున్న సుధారెడ్డికి గ్రామస్తులు, మండల నాయకులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు చంద్రగిరి ఎమ్మెల్యే



పులివర్తి నాని సూచనలతో టిడిపి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. రూ.100ల సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి జనవరి నుండి నూతన పెన్షన్లు మంజూరు చేస్తారని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పులివర్తి సుధారెడ్డి వెంట మండల పార్టీ నాయకులు మహిళ నాయకురాళ్ళు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను నాణ్యతతో పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరానికి గాను మంజూరు కాబడ్డ 1485 అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంలో భాగంగా వివిధ దశలలో ఉన్న పనులను నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరానికి మంజూరు కాబడ్డ అంతర్గత సీసీ రోడ్స్ అప్రోచ్ రోడ్స్,బీటీ రోడ్స్ మరియు ఎంపీ ల్యాండ్స్ కింద మంజూరు కాబడ్డ పనుల పురోగతిపై నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్గత సిసి రోడ్లకు సంబంధించి 1485 మంజూరు కాగా 413 పనులు గ్రౌండింగ్ కాబడ్డాయని, ఇందులో 239 పనులు పూర్తి కాగా 174 పనులు పురోగతిలో కలవని తెలిపారు. ప్రధానంగా గ్రామీణ రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తూ సిసి రోడ్లను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, ప్రజాధనం ఎక్కడ వృధా కాకుండా సకాలంలో పనులను పూర్తిచేయాలన్నారు. ఈ విషయంలో సంబంధిత ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనులను నాణ్యతతో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.1279 పనులకు గుత్తేదారులను గుర్తించడం జరిగిందని, వాటి పనులు కూడా ప్రారంభించేలా

మిగతా 2లో



## కూలుతున్న కాపురాలు

### వివాహేతర సంబంధాలే కారణం



పెటాకులవుతున్న పెళ్లిళ్లు..
టీవీ సీరియల్, సోషల్ మీడియా, మొబైల్ ప్రభావంతో
కూలుతున్న కుటుంబాలు

మాయమైపోతున్నడన్న మనిషన్నవాడు!
అయినా వారే అంతమొందిస్తున్న వైనం
జీవిత భాగస్వాములేచంపిస్తున్న వైనం
పచ్చని కుటుంబాలు విచ్ఛిన్నం
అనాథలుగా మారుతున్న పిల్లలు

**మూ**డు ముళ్ల బంధం మూడేళ్లు గడవకుండానే ముగిసి పోతోంది. పెళ్ళినాట ఏడడుగులు వేసిన జంటలు ఏడేళ్లు కూడా కలసి నడవలేక పోతున్నారు. నాతిచరామి అంటూ జీవితాంతం కష్టమైనా, సుఖమైనా, మంచైనా, చెడైనా కలసి నడుస్తానంటూ భర్త చేసిన తొలి వాగ్దానం తెల్లారి పోతోంది. ప్రస్తుత సమాజంలో క్షణిక శారీరక సుఖం కోసం ఏర్పడే వివాహేతర సంబంధాలన్నీ చివరకు నిండుప్రాణాలను బలితీసుకుంటున్నారు.

5లో

## దేశం కోసమే ఈ దేహం... ప్రజల కోసమే మా ప్రాణం

### జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, అయితే ఆ ఒక్క రోజే ఎందరో పోలీస్ సోదరులు అమరులైన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటే సరిపోదు కాబట్టి వారి యొక్క ప్రాణ త్యాగాలను గురించి ప్రజలందరికీ తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను 21 నుండి 31 వరకు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు స్థానిక పోలీస్ మైదానం నందు ఓపెన్ హౌస్(ఆయుధాల ప్రదర్శన) కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు ఎస్పీ అడ్మిన్ వెంకట్రావు మాట్లాడుతూ పోలీస్అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 21వ తేదీ నుండి 31 తేదీ వరకు జిల్లాలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతూ ఉంది. అందులో భాగంగా 26, 27 తేదీలలో తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఓపెన్ హౌస్ ఆయుధాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసులు అనునిత్యం విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వాటిని పోలీసు వారు ఏ సందర్భంలో ఎలా ఉపయోగిస్తారో అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వీటిని ఆయుధాలుగా పరిగణించ కూడదని పోలీస్ వారు ఆత్మరక్షణ కొరకు వాడే పరికరాలుగా మాత్రమే చూడాలన్నారు. సహజంగా పోలీస్ వారు అతి క్లిష్టమైన పరిస్థితులలో తప్ప ఈ ఆయుధాలను



మిగతా 2లో



## కాణిపాకం గణనాథుని సేవలో ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని కర్ణాటక ఉపలోకాయుక్త జస్టిస్ బి.వీరప్ప కుటుంబ సమేతంగా, చిత్తూరు జిల్లా అటవీశాఖ అధికారిణి భరణిలు శనివారం దర్శనం చేసుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, ఆలయ సూపరింటెండెంట్ వాసు, కోదండపాణి, అర్చకులు, స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులుచే అశ్వరచన చేసిన అనంతరం ఆలయ సూపరింటెండెంట్లు చేతులు మీదుగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్, రవి పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్లు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇసుక ట్రాక్టర్‌లు డ్రైవర్లుపై వస్తున్న సమస్యలపై శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడారు. పేదవారికి ఉచితంగా ఇసుకను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకుని వచ్చిందని. అయితే కొంతమంది డ్రైవర్లు ఇసుకను తమ ట్రాక్టర్ల లు ద్వారా తరలించే సమయంలో మద్యం తాగి నడపడం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. ఇసుక రీచుల యందు అధికారులు డ్రైవర్లకు బ్రీతింగ్ అనలైజర్ టెస్టులు నిర్వహించి మద్యం తాగకుండా ఉండే వ్యక్తులకే. ఇసుకను తీసుకొని వెళ్లే విధంగా అధికారులు అనుమతి ఇవ్వాలంటూ ఆయన అధికారులకు సూచించారు. ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు కూడా పరిశీలించవలసిందిగా ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై మద్యం తాగి ఇసుకను తరలిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన తెలియజేశారు.

## పశుగణన సర్వే కార్యక్రమం ప్రారంభం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీలో పశు గణన సర్వే కార్యక్రమాన్ని పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పశుగణన ప్రారంభించినట్లు పశు వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్ళు తదితర వాటి సంఖ్యను నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లోని రైతులు సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, కూటమినాయకులు పాల్గొన్నారు.



## గణిత శాస్త్ర జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గణితశాస్త్ర విభాగం డిసెంబర్ 22, 23 తేదీలలో నిర్వహించే జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆ విభాగాధిపతి ఆచార్య సి.జయసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు ఆవిష్కరించారు. విసి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ 22, 23వ తేదీలలో నిర్వహించే మ్యాథమెటిక్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ -2024 అనే అంశంపై జాతీయ సదస్సులో ఉంటుందన్నారు. విద్యార్థులు, పరిశోధకులు అధ్యాపకులు సదస్సులో పాల్గొని ఫలవంతమైన పరిశోధనలు సమాజానికి ఉపయోగపడే విధంగా తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తులసి రామకృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వి.పద్మావతి, ఆచార్య సుధాకరయ్య, ఆచార్య భారతి, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.



## టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలం ప్రజలు 2024-2026 వరకు శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలు. క్రియాశీలక సభ్యత్వం100రూపాయలు చెల్లించి ఆన్‌లైన్ ద్వారా. మొబైల్ ఫోన్ ద్వారా. కంప్యూటర్ నుంచి వాట్స్‌అప్ ద్వారా. టెలిగ్రామ్ ద్వారా లింకు చేసుకుని ఆన్ లైన్ లోనే తీసుకోవచ్చు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చు. పార్టీకి విరాళాలు కూడా అందించవచ్చు. ఈసభ్యత్వాన్ని తీసుకున్నవారికి ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు గతంలో రెండు లక్షలు వరకు ఉండేది ఇప్పుడు ఐదు లక్షలు రూపాయలకు పెంచడం జరిగింది. మండలంలో సభ్యత్వం చేసుకోవడానికి పంచాయితీలకు ఒక షెడ్యూలు ప్రకారం టీంను ఏర్పాటు చేసి. ప్రజలకు అందుబాటులో ఉంచి. ఇబ్బందులు ఏమైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు తెలియజేస్తూ ఆయా గ్రామాల్లో యువత కూడా అందుబాటులో ఉంటారని వారికి కూడా తెలియజేసి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని వాకాడు మండల వ్యవసాయ శాఖ అధికారిణి దీప పేర్కొన్నారు. శనివారం వాకాడులో ఐ.ఆర్.ఎస్.కెలో సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారిణి దీప మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు ప్రతి పౌరుడికి సరైన సమాచారం ఇవ్వవలసిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉంటుందని ఆమె తెలిపారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం లోని సెక్షన్లను, వాటి పరిధిలను గురించి ఆమె వివరించారు, సమాచార హక్కు చట్టం ద్వారా మనకు కావలసిన సమాచారాన్ని పొంద వచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు, అగ్రి కల్చరల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీసీ రోడ్లను నాణ్యతతో పూర్తి చేయండి

(మొదటిపేజీ తరువాయి)

డిఇలు, ఏఈలు శ్రద్ధ పెట్టాలన్నారు. ఎస్టిమేషన్ కాస్ట్,బిల్స్ అప్లోడింగ్, పనుల పురోగతిపై డ్వామా పిడి,ఎస్ ఈపిఆర్‌లు సమన్వయంతో పర్యవేక్షించాలన్నారు. వర్క్ ఐడి క్రియేట్ చేసి జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.పి ఆర్ యాప్ నందు పనుల పురోగతిని సంబంధించిన వివరాలు అప్లోడ్ చేయాలని సూచించారు. సీసీ రోడ్ల మంజూరులో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో,హౌసింగ్ లేఔట్లలో ప్రాధాన్యతను ఇచ్చి పనులను మంజూరు చేయడం జరిగిందని వీటిని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని ఈ దిశగా అధికారులు పని చేయాలన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గాల వారీగా పనుల పురోగతి,పనులు ప్రారంభించక పోవడానికి గల కారణాలను సమీక్షిస్తూ ప్రజాప్రతినిధులతో చర్చించి త్వరితగతిని ప్రారంభించేలా, పనులు జరుగుతున్న చోట పనులను త్వరగా పూర్తిచేసేలాచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ పిఆర్ శంకరనారాయణ, ఈఈ చంద్రశేఖర్ రెడ్డి,డ్వామా పీడీ రవికుమార్,సంబంధిత డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



## దేశం కోసమే ఈ దేహం - ప్రజల కోసమే మా ప్రాణం

(మొదటిపేజీ తరువాయి)

వాడరన్నారు. అలాగే ఆయుధాలు ఎలాపనిచేస్తాయో తెలుపుతూ, వాటి వలన ఉపయోగాలు గురించి విద్యార్థులకు వివరించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఆయు ధాలను ఎలా వాడుతారో కూడా క్లుప్తంగా వివ రించారు. సమాజంకోసం, శాంతి భద్రతల పరి రక్షణ కోరి విధినిర్వహణలో ఎందరో పోలీసు వారు అహర్నిశలు శ్రమించి మృతి చెందారని వారు చేసిన ప్రాణత్యాగాలను గుర్తించుకోవడం మనందరి బాధ్యత అని, ఆ స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సాయుధ దళం శ్రీనివాసరావు, డీఎస్పీలు శ్రీలత మహిళా పిఎస్, చిరంజీవి ఏఆర్, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బం, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## డీఈఓగా వెంకట నాగేంద్ర కుమార్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారిగా కె వెంకట నాగేంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలో భాగంగా డిఇఓ డాక్టర్ వి.శేఖర్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎన్టీఆర్ జిల్లా డీఈఓ కార్యాలయంలో ఏడిగా ఉన్న కే వెంకట నాగేంద్ర కుమార్ బదిలీపై వచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆయన బాధితులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలెక్టరేట్లో పుష్ప గుచ్ఛాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు డీఈవో కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 29న మండల సర్వసభ్య సమావేశం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఈనెల 29న రొంపిచెర్ల మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు అభివృద్ధి పనులపై నివేదికల ప్రతులను తీసుకొని రావాలని కోరారు. సర్వ సభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ థామస్ తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేకి శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. మహ టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్తకి చేరవేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5లక్షలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సభ్యత్వనమోదులో మండల పార్టీ నాయకులు, పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరాజు, మాదిరాజు మురళీకృష్ణ రాజు బీగాల రమేష్, దామోదరం, నేత ఈశ్వర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సబ్ జైలు ఖైదీలు సత్ప్రవర్తనపై పరిశీలన

### శ్రీకాళహస్తి సివిల్ జడ్జి బేబీ రాణి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సబ్ జైలును శ్రీకాళహస్తి సివిల్ జడ్జి బేబీ రాణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించరు. సబ్‌జైలు నందు పరివర్తన చెందుతున్న వ్యక్తులను వారి కేసులు వివరాలను విచారించి తెలుసుకున్నరు. సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి సబ్ జైలును పరిశీలించి గతంలో పలు కేసులలో శిక్షణ అనుభవిస్తున్న పరివర్తన చెందిన వ్యక్తులను వారి కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నమని వారికి న్యాయస్థానం తరఫున న్యాయం జరిగే విధంగా సంబంధిత కార్యాచరణ చేపట్టాలన్నారు.

## వరసిద్ధి వినాయక నిత్యాన్నదాన పథకానికి విరాళం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంమైన గుండ్లపల్లి గ్రామానికి చెందిన సుబ్రమణ్యం రెడ్డి కుటుంబ సభ్యులు శనివారం 1,01,116 రూపాయలు అందజేశారు. ఈవిరాళ ధాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించిన అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సభ్యత్వ నమోదుతో కార్యకర్తకు భరోసా: ఎమ్మెల్యే



**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం సభ్యత్వ నమోదులో కొత్త ఒరవడి సృష్టించాలని నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తన సభ్యత్వ నమోదుకు లక్షరూపాయలు చెల్లించి ప్రారంభించారు. యాన మాట్లాడుతూ పారట్‌ఈ సభ్యత్వ నమోదుతో కార్యకర్తల్లో ధీమా కల్పించాలని సూచించారు. గతంలో వలే కాకుండా సభ్యం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆరోగ్య భీమాతోపాటు సాదారణ. ప్రమాద వశాత్తు మరణించినా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గూడూరు నియోజకవర్గం ప్రత్యేక స్థానం ఉండేలా సభ్యత్వ నమోదు కార్యక్రమం సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారట్‌ఈ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, నాయకులు బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వర్లు రాజు, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, దశరథరామిరెడ్డి, రహీం, శ్రావణి, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పోలీస్ అమర వీరుల సంస్మరణ దిన వారోత్సవాల్లో బాగంగా శనివారం 'నెల్లూరు నోవా బ్లడ్‌బ్యాంక్ సహకారంతో సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్లో సిఐ మురళి కృష్ణ 'ఎసై బ్రహ్మనాయుడు' ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని సిఐ చేతుల మీదుగా ప్రారంభించారు. రక్తదాన శిభిరానికి గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాల నుంచి యువతీ యువకులు వచ్చి రక్తదానం చేశారు. అంతే కాకుండ సిఐ, ఎసైలు కూడ రక్తదానం చేశారు. గోకుల కృష్ణ. కళాశాల యువతి యువకులతో సిఐ మాట్లాడుతూ కొంత మంది కాలేజిలో చదువుతున్న వారిని టార్గెట్ చేసుకొని మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్నారు. అలాంటి వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మీ మీద ఆశలు పెట్టుకుని మీ భవిషత్ బాగుండాలని కోరుకొంటున్న మీ తల్లి తండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.

## పట్టపగలు ఇంట్లో చోరీ

### 22 సవర్ల బంగారు, 26వేల రూపాయలు నగదు అపహరణ



**ఓజిలి,మేజర్ న్యూస్:** టీ తాగినంత తేలిగ్గా ఓజిలి మండలంలో దొంగతనాలు దొంగలు చేసేస్తున్నారు. వరుస దొంగతనాలతో ఓజిలి మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండలంలో వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలు అందినకాడికి దోచుకుంటున్నారు. ఎప్పుడు వస్తారో, ఎటు నుంచి వస్తారో తెలియదు. తాళమేసిన ఇంటిని ఎలా కొల్లగొడుతున్నారో అర్థం కాదు. సినిమా రేంజ్లో ప్లాన్ చేసి అందినకాడికి దోచుకుంటున్నారు. దొంగలు. మండల పరిధిలోని తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. తాళంవేసి ఉన్న ఇంటి తాళం పగుల గొట్టి బంగారం, నగదును చోరీ చేశారు. ఈ ఘటన ఓజిలి మండల లోని సగుటూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. సగుటూరు గ్రామానికి చెందిన నాగమణి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ఇంటి తాళం పగలగొట్టి అందులో ఉన్న నగదు, 22 సవర్లు బంగారు చోరి ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై శుక్రవారం బాధితురాలు నాగమణి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఓజిలి ఎస్సై కె.స్వప్న, క్లూ టీమ్స్,ఓజిలి పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.



## ఐక్యంగా పని చేద్దాం.. సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం

### ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల, పార్టీ నేతల ఉద్ఘాటన



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా, ఐక్యంగా పనిచేసి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు సి.ఆర్.రాజన్ ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు పార్లమెంటు కార్యాలయంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, చిత్తూరు నియోజకవర్గం పరిశీలకులు సునీల్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్.మనోహర్, టిడిపి సీనియర్ నేత చంద్రప్రకాష్, చిత్తూరు పార్లమెంటు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి తదితరులు సమావేశమయ్యారు. ముఖ్యంగా ప్రస్తుతం చిత్తూరు పార్లమెంటు పరిధిలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం పై చర్చించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాల్సిన భాధ్యత తమ అందరి పై ఉందని,ఈ నేపథ్యంలో గతం కంటే ఈసారి సభ్యత్వ నమోదును పెంచాలని నిర్ణయించారు. ఆ దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేసేవిధంగా ప్రోత్సహించాలని నిశ్చయించారు. అనంతరం చిత్తూరు పార్లమెంటులో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. తామంతా కలిసి కట్టుగా పనిచేసి అసత్య ఆరోపణలకు చెక్ పెట్టాలాని, ప్రజాసేవకు తాము బద్దులమనే విషయాన్ని చేతుల్లో చేసి చూపుదామని నినదించారు.

## గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన తిరునగరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగర ప్రజలతోపాటు భక్తుల్లో ఆధ్యాత్మిక శోభతో పాటు మరింత భక్తి భావం పెంచేందుకు భజన మండలి కళాకారులు ప్రతి శనివారం నగరంలో గోవింద నామ సంకీర్తనలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం గోవిందరాజు స్వామి ఆలయం నుంచి భజన మండల కళాకారులు తిరునామాలు ధరించి సాంప్రదాయ వస్త్రాలతో మంగళ వాయిద్యాలు, తప్పెట్లు తాళాలతో గోవింద నామ సంకీర్తనలతో తిరునగరం మారుమోగింది. నగర సంకీర్తన మండల సభ్యులు జీవీఎస్ ప్రసాద్, ఉషారాణి వెంకటాద్రి మురళి మాట్లాడుతూ శ్రీనివాసునికి ఎంతో ప్రీతికరమైన శనివారం రోజు గోవింద నామ సంకీర్తనలు స్మరించడం శుభ పరిణామం అన్నారు. అందుకే ఆయనను స్మరిస్తూ నేడు భారీ సంఖ్యలో కళాకారులు తరలివచ్చి నగర సంకీర్తనలో పాల్గొన్నామని చెప్పారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, గుండాల గోపీనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, వాసుదేవరెడ్డి, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, వాసు, మునిరత్నంచారి, వెంకటాద్రి, తిరుపాలచారి, విజయ భాస్కర్ రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, బ్రహ్మానందం, విక్రమ్ స్వామి, నరసింహారెడ్డి కళాకారులు భక్తులు పాల్గొన్నారు.



## రెవెన్యూ రికార్డులు గోల్మాల్ అవుతున్నాయి

### మదనపల్లిలాగా డక్కిలి రెవెన్యూ సిబ్బంది వ్యవహరిస్తున్నారు

### పలు ప్రజాసంఘాల నాయుకులు ఆరోపణ



**డక్కిలి, మేజర్‌న్యూస్:** మండల రెవెన్యూ కార్యాలయంలో గతంలో పనిచేసిన రెవిన్యూ అధికారులు పలు అక్రమాకుపాల్పడి ప్రభుత్వ నిబందనలకు వ్యతిరేకంగా వ్యవహరించారని ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గద్దల మునెయ్య ఆరోపించారు. శనివారం ఆయన పలు ప్రజాసం ఘాల నాయకులతో కలసి డక్కిలి తహసిల్దార్ ఎం.శ్రీనివాసులకు 2003 సంవత్సరం నుంచి 2024 వరకు డక్కిలి రెవిన్యూ కార్యాలయంలో జరిగిన సైదాబైనామ, ఫ్రీహోల్డ్, ములేషన్ వంటి రెవిన్యూ రికార్డులు మార్పిడి పై పెద్ద ఎత్తున గోల్మాల్ జరిగిందని అంతుకు సంబందించి సమాచార హక్కు చట్టం మేరకు ఇవ్వాలని ఆర్జీ అందచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ డక్కిలిలో మరో మదనపల్లిలో లాగా రెవెన్యూ భూముల రికార్డులు మారిపోతున్నట్లు తెలిపారు. ఇలాగే అయితే డక్కిలి మండలంలో భూములకు సంబందించి రికార్డులు ఏమౌతా యోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2023వ సంవత్సం నుంచి 2024వ సవంత్సరం వరకు పలు గ్రామాలకు సంబందించి రైతులకు భూముల రికార్డులు మారిపోయినట్లు వివరించారు. రైతులు వెల్లి వారి రికార్డులకు సంబందించి 1బి, అడంగల్ తీసుకోవాలని సచివాలయంకు వెలితే ఆ రికార్డులు రావడం లేదని చెప్పారు. వారంతా రికార్డులు కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్ట ప్రదక్షణలు చేస్తున్నారన్నారు. ఎన్నో గ్రామాలకు చెందిన రైతులు రికార్డులు రావడం లేదని బ్యాంకులకు వెల్లి రుణాలు తీసుకోవాలన్నా, రైతు భరోసా, ప్రధానమంత్రి కిసాన్ యోజన నమోదు చేసుకోవాలన్నా అవస్తలు పడుతున్నట్లు ప్రజా సంఘాల నేతల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. గతంలో రెవిన్యూ రికార్డుల్లో జరిగిన గోల్మాల్ వల్ల పలు గ్రామాలకు చెందిన రైతులు ఇబ్బంది పడుతున్న కారణంగా రికార్డులు సమాచారం హక్కు చట్టం మేరకు వివరాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అందుకు డక్కిలి తహసిల్దార్ శ్రీనివాసులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. గోల్మాల్ అంతా సచివాలయంలో పనిచేస్తున్న సర్వేయర్లు వల్లే డక్కిలి మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు సాదాబైనామా, ముటేషన్, ఫ్రీహోల్డ్ వంటి ప్రభుత్వం కల్పించిన జీవోలు ద్వారా మారిపోయాయని తెలిపారు. గతంలో ఇక్కడ తహసిల్దార్గా పనిచేసిన రమేష్‌బాబు విధులు నిర్వహించిన సమయంలో రికార్డులు తప్పుదోవ పట్టించి భూ మాయ చేశారని ఆరోపించారు. ప్రదా నంగా ఆల్తూరుపాడు, దగ్గవోలు, మాధవాయ పాళెం గ్రామాల్లో పెద్ద ఎత్తున భూ రికార్డులు మారిపోయినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో పనిచేస్తున్న సచివాలయ సర్వేయర్లుతో పాటు తీర్థంపాడు సచివాలయ సెక్రటరీ కార్తీక్, అటెండర్ వనితలు కలసి లక్షలాది రూపాయలు దండుకొని రికార్డులు మార్చేసి నట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంపై తగు విచారణ చేసి 10 రోజుల్లోగా సమాచారం ఇవ్వాలని, లేనిపక్షంలో ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్కు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు, జిల్లా ఇన్చార్జీ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతామని తహసిల్దారు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక వెంకటగిరి ఇన్చార్జీ ఎస్ కే రఫీ, డక్కిలి మండల అధ్యక్షుడు కరెపం శీనయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు జడ వినోద్ కుమార్, గిరిజన సంఘం నాయకులు ముత్యం చెంచుక్రిష్ణయ్య మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## NOTICE

I, Bussa Vijaya Bhaskar S/o B. Sreenivasulu, Rasiding Thumbapalyam Village, Bangaru palyam Mandal, Chittoor Dist. AP 517 416 do hereby solemnly affirm and state as follows;

I am the deponent herein and residing in the above said address.

I submit that, I am the absolute owner of the property whose descriptive particulars are morefully described here under which Documents stands in the name of my late father B.sreenivasulu.

**SCHEDULE**

Chittoor Dist. Bangarupalyam Sub-district - Bangarupalyam Mandal, Thumba Revenue Village Accounts the lands are as follows.

| Sl. No. | Sy.No. | Classification | Extent Ac/Cents |
|---|---|---|---|
| 1. | 192 | wet | 0.26 |
| 2. | 193 | wet | 0.08 |
| 3. | 197 | wet | 0.07 |
| 4. | 198 | wet | 0.13 |
| 5. | 58/6 | wet | 0.13 |
| 6. | 59/5 | wet | 1.12 |

I submit that, in the year 1955 my father B.Sreenivasulu purchased the above said property, who died on about 10years back.

I lost my documents, if any person found the above said documents, please submit it in Bangarupalyam police station.

C.SUDHAKARAN, B.Sc., B.L.
Advocate & Notary

# సభ్యత్వ నమోదులో కీలకంగా వ్యవహరించాలి

**- టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** నియోజకవర్గ పరిధిలో సభ్యత్వ నమోదులో పార్టీ నేతలు కీలకంగా వ్యవహరించి భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో జీవకోనలోని రాజీవ్ గాంధీ కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర నేతలు మందలపు మోహన్ రావు, దంపూర్ భాస్కర్ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, శ్రీహరి నాయుడు, మన్యం శ్రీనివాసులు శాశ్వత సభ్యత్వం నమోదు తీసుకున్నారు. సుగుణమ్మ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నియోజకవర్గాన్ని ప్రథమ నిలిపేందుకు కృషి చేయాలన్నారు. వంద రూపాయలతో సభ్యత్వం నమోదు చేసుకుంటే ఇదివరకు రెండు లక్షలు ప్రమాద బీమా ఉన్నదని, దానిని 5 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదుతో సమాజంలో మరింత గౌరవం పెరుగుతుందన్నారు. అలాగే శాశ్వత సభ్యత్వాన్ని ప్రవేశ పెట్టారు. టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు తాము ఉన్నచోట నుంచి మొబైల్, కంప్యూటర్, ట్యాబ్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చున్నారు. వాట్సాప్ టెలిగ్రామ్, టిడిపి యప్ ద్వారా కూడా కొత్త సభ్యత్వం తీసుకోవచ్చుఅని, పాత సభ్యత్వం రెన్యువల్ చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గం పరిశీలకులు చిట్టిబాబు, క్లస్టర్స్ ఇంచార్జి మబ్బు దేవనారాయణ రెడ్డి, నగర అధ్యక్షుడు అధ్యక్షులు చినబాబు, సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, పులిగోరు మురళి కృష్ణా రెడ్డి, శ్రీధర్ వర్మ, బి.జి.కృష్ణ యాదవ్, అన్నా రామకృష్ణ, ఊట్ల సురేంద్ర నాయుడు, ఆర్. పి శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు, మహబూబ్ బాషా, రాజు యాదవ్, బ్యాంకు శాంతమ్మ, కుమారమ్మ, అన్నా అనిత, అన్నా సంధ్య, కుమారమ్మ, కాయం వెంకట రత్నం, అకినపల్లి లక్ష్మయ్య, 46,47,48,49 వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మార్చి లోపు తుడా టవర్స్ నిర్మాణాలు పూర్తి చేస్తాం

**- తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**

**తిరుపతిబ్యూరో, మేజర్న్యూస్:** 2026 మార్చి లోపు తుడా టవర్స్ నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా)ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. నగరంలోని రాయలచెరువు రోడ్డులో తుడా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య శనివారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6 ఎకరాల స్థలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులతో తుడా టవర్స్ నిర్మిస్తున్నామని అన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు, మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా ఫ్లాట్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. నివసించేందుకు 230 ఫ్లాట్లు ఉంటాయని, అందులో 42 డబుల్ బెడ్ రూమ్స్, 152 ట్రిబుల్ బెడ్ రూమ్స్, నాలుగు బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ 32 ఉంటాయని అన్నారు. విశాలమైన పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వాణిజ్య సముదాయాలు, ఫ్లాట్స్ కు వేర్వేరుగా లిఫ్ట్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 2026 మార్చి లోపు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. విస్తృతంగా ప్రచారం చేసేందుకు నూతనంగా బ్రోచర్ కూడా తయారు చేయించామని ఇందులో అన్ని వివరాలు పొందుపరిచామని అన్నారు. ఈ పరిశీలన, సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సలహాదారులు రామకృష్ణ రావు, ఈఈ రవీంద్రయ్య, కె.పి.సి సంస్థ ఈ.డి.సుశీల్ కుమార్, తదితరులు ఉన్నారు.



# టీడీపీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని కమతమూరులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గంలో ఎప్పుడు లేనివిధంగా టిడిపి సభ్యత్వం నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సూచించారు. రూ. 1 లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించినట్లు తెలిపారు. రూ. 100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ. 2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ. 5 లక్షలకు పెంచినట్లు వివరించారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ. 10 వేలు అందించనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్మాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, సీఎం వక్తిగత కార్యదర్శి మనోహర్, ఆర్ చంద్రశేఖర్, మున్సిపల్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ లు, ఐటీడీపి, తెలుగుయువత, టి ఎన్ఎస్ఎఫ్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జెస్, తెలుగుమహిల, తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు : ఎమ్మెల్యే

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలో రైతులకు 90% సబ్సిడీతో డ్రిప్ పరికరాలను గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ శనివారం పంపిణీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సూక్ష్మ నీటి సాగు పథకంలో భాగంగా అర్హులైన రైతులకు బిందు సేద్య పరికరాలను 90 శాతం సబ్సిడీతో అందించడానికి వచ్చిన ట్రక్కులను జండా ఊపి లాంఛనంగా ప్రారంభించడం జరిగినది. మరియు రైతులకు ఇందుకు సంబంధించిన శాంక్షన్ పత్రాలను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం ఎం ఐ పి పి డి బాలసుబ్రమణ్యం పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు జనసేన పార్టీ ఇంచార్జ్ పొన్న యుగంధర్, సిగ్నెట్ కంపెనీ శివారెడ్డి,మరియు ఫ్లోటెక్ కంపెనీ సాగర్, చెంగల్రాయ యాదవ్ మరియు డీలర్ జ్యోతి యాదవ్, సంపత్ రాజు, జయచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, మణి, ఏఈఓ హేమాద్రి మొదలైన వారు హాజరైనారు.



# తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరండి : ఎమ్మెల్యే బొజ్జల




**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు శనివారం నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభమైనది. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో ప్రతి కుటుంబంను ఆదుకోవాలని ఉద్దేశంతో రెండు సంవత్సరములకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని, సభ్యత్వ నమోదు రుసుం రూ.100లు కట్టిన యెడల రెండు సంవత్సరములలో సభ్యత్వం తీసుకున్న వారి ఇంటిలో ఎవరైనా చనిపోయినట్లయితే వెంటనే దహన కార్యక్రమానికి రూ. 10వేలు, రూ.5లక్షలు వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తారని, తద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా నిలబడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లయితే శ్రీకాళ హస్తి నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు జి విజయ్ కుమార్. చెంచయ్య నాయుడు, కంట రమేష్, ప్రతాపరెడ్డి, జయచంద్ర నాయుడు, గుత్తా విజయకుమార్, సుజిత్, పవన్, ప్రవీణ్, పిఎ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సిద్ధేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని





**తిరుపతిబ్యూరో, మేజర్న్యూస్:** యర్రావారి పాలెం మండలం, తలకోనలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులను అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు కండువా కప్పి, పూలమాలతో సత్కరించి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరు మీద, పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరు మీద అర్చన చేయించారు. ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో, దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆలయ అధికారులు దీవించారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు, మండల నాయకులతో కలసి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు చేసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ చల్లడం ట్యాంకులు శుభ్రం చేయడం తాగడానికి మంచినీరు వంటి సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు. ఆలయ సమీపంలో ఉన్న కోనేరు పునర్నిర్మాణానికి నిధులను అంచనా వేయించారు. తొందరలోనే పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనులు పరిశీలన

**తిరుమల, మేజర్న్యూస్:** తిరుమలలోని ఎస్వీ మ్యూజియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి శనివారం పరిశీలించారు.పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. వేగవంతంగా పనులు పూర్తి చేసి మ్యూజియాన్ని భక్తుల సందర్శనకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ మ్యూజియం ఆఫీసర్ విజయలక్ష్మి, డిప్యూటీ ఈవో (హెల్త్) ఆశాజ్యోతి, ఈఈ-1 సుబ్రహ్మణ్యం, డీఈ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత్వమే ప్రతి కుటుంబానికి భరోసా : ఎమ్మెల్యే విజయశ్రీ

- రాష్ట్రాభివృద్ధి కోరుకునే వారంతా సభ్యత్వం తీసుకోవాలి
- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం
- పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సభ్యత్వమే ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తుందని సూళ్ళురుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ, సూళ్ళురుపేట నియోజక టిడిపి ఇంచార్జీ నెలవల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈమేరకు శనివారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాలు మేరకు ఈ నెల 26 నుండి నియోజక వర్గం లోని అన్నిగ్రామాల్లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం నమోదు ఈకార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పాత సభ్యత్వం రెన్యూవల్, కొత్త సభ్యత్వం నమోదు చేసుకోవచ్చున్నారు. 18సంవత్సరాలు వయస్సు కలిగిన టీడీపీ అభిమానులు, రాష్ట్ర అభివృద్ధి కోరుకునే వారు అందరూ సభ్యత్వం తీసుకోవచ్చునన్నారు. సభ్యత్వం నమోదుకొరకు ఓటర్ ఐడి, ఆధార్ నెంబర్, ఫొటో ఫోన్ నెంబర్‌తో పాటుసభ్యత్వం నమోదు కోసం రూ.100లు చెల్లించాలన్నారు. అదే జీవిత కాల సభ్యత్వం కావాలంటే లక్ష రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు. వాట్సప్ యాప్ ద్వారా గాని, టెలిగ్రామ్ బాట్ ద్వారా గానీ, వెబ్సైట్ ద్వారా గాని సభ్యత్వం నమోదు చేసుకోవచ్చునన్నారు. సభ్యత్వం కలిగిన ప్రతీ కుటుంబానికి టీడీపీ భరోసా కల్పిస్తుందన్నారు. యువ నాయకులు నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని 2014 సంవత్సరంలో ప్రమాదవశాత్తు మరణించిన వారికి 2లక్షల ప్రమాదభీమా మొత్తాన్ని 5లక్షలకు పెంచారని తెలిపారు. మట్టి ఖర్చులు కింద రూ.10వేలుఇస్తారన్నారు. అదే విధంగా సభ్యత్వంతీసుకున్న కుటుంబ సభ్యులకు, ఉపాధి విద్య, వైద్యం, కల్పన కోసం నైపుణ్య శిక్షణను ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జీలు, క్లస్టర్ ఇంఛార్జీలు, పార్టీశ్రేణులు అందరు ముమ్మరంగా పాల్గొని విజయవంతం చేసి రాష్ట్రంలోనే సూళ్ళురుపేటనియోజక వర్గాన్ని అగ్ర స్థానంలో ఉంచడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ శిరసనం బేటి విజయ భాస్కర్ రెడ్డి, 786 రఫీ, నెలవల రాజేష్ , ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, పెళ్లకూరు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, కనుమూరు గోపాల్ రెడ్డి, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, కాటూరు ఫణీంద్రరెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, ఎద్దల ధనంజయ రెడ్డి, పాదర్తి. ప్రకాష్ నాయుడు, వేమసాని శ్రీనివాసులు నాయుడు, ఆకుతోట రమేష్, కొక్కు శంకరయ్య, కామరెడ్డి మురళి రెడ్డి, మైలారి రాజశేఖర్, పసల గంగా ప్రసాద్, కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఏ, సీఎంఏ విద్యార్థులకు త్వరితగతిన ఉపాధి అవకాశాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక కార్పొరేట్ ప్రపంచంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఆర్థిక తనిఖీలు, పన్నులు విధించుట, అకౌంట్స్ లాభాల ప్రణాళికరణ నిర్వహణలో అపారమైన అవకాశాలు ఉన్నందున సీఏ, సీఎంఏ కోర్సులు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని నెల్లూరు రావుస్ విద్యాసంస్థల వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్, సీఎంఏ విభాగ అధిపతి విక్రమ్ తెలిపారు. ఎస్వీ జూనియర్ కళాశాలలో కామర్స్ విద్యార్థులకు చార్టెడ్ అకౌంటెంట్, కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెన్సీ కోర్సులుపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరుణాకర్, విక్రమ్ పాల్గొని దేశంలో అకౌంట్స్ కు మంచి డిమాండ్ ఉన్నాయని తెలిపారు. ఉత్పత్తి, సేవా రంగం, టెలీ కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, సాఫ్ట్ వేర్, అనేక రంగాల్లో ఈ కోర్సులు చేసిన వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. కామర్స్ విద్యార్థులకు సిఏ.కోర్స్ నాలుగున్నర సంవత్సరాలు సిఎంఏ, కోర్సు రెండున్నర సంవత్సరాలు మాత్రమేనని, ఇంటర్లో చదివిన పాఠ్యంశాలే ఎక్కువ శాతం ఉండటం వలన కాస్త కష్టపడి చదివితే కోర్సు పూర్తి చేసి సులభంగా ఉద్యోగాలు పొందొచ్చని తెలిపారు. మధు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఇప్పటి నుంచే ఆన్ లైన్ తరగతులు ఉచితంగా మీ కళాశాలలోనే నిర్వహిస్తామన్నారు. అందుకు సంబంధించిన మెటీరియల్స్ కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు మాట్లాడుతూ సైన్స్ విద్యార్థులలాగే, కామర్స్ విద్యార్థులు కూడా ఒక లక్ష్యం ఏర్పరచుకొని, దానిని సాధించుటకు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, డా.సి.వాసుదేవులు నాయుడు, వై.చిన్న కేశవులు, ఎన్.వరలక్ష్మి, కామర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో కూలుతున్న కాపురాలు..!

**- మాయమైపోతున్నడన్న మనిషన్నవాడు! అయినా వారే అంతమొందిస్తున్న వైనం ..**
**-వివాహేతర సంబంధాలే కారణం జీవిత భాగస్వాములే చంపిస్తున్న వైనం**
**- పచ్చని కుటుంబాలు విచ్చిన్నంఅనాథలుగా మారుతున్న పిల్లలు**
**పెటాకులవుతున్న పెళ్లిళ్లు.. అక్రమ సంబంధాలు, అవగాహనారాహిత్యంతో సంసారంలో కలహాల**
**టీవీ సీరియల్, సోషల్ మీడియా, మొబైల్ ప్రభావంతో కూలుతున్న కుటుంబాలు**

మూడు ముళ్ల బంధం మూడేళ్లు గడవకుండానే ముగిసి పోతోంది. పెళ్ళినాట ఏడడుగులు వేసిన జంటలు ఏడేళ్లు కూడా కలసి నడవలేకపోతున్నారు. నాతిచరామి అంటూ జీవితాంతం కష్టమైనా, సుఖమైనా, మంచైనా, చెడైనా కలసి నడుస్తానంటూ భర్త చేసిన తొలి వాగ్దానం తెల్లారి పోతోంది. ప్రస్తుత సమాజంలో క్షణిక శారీరక సుఖం కోసం ఏర్పడే వివాహేతర సంబంధాలన్నీ చివరకు నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. వివాహేతర సంబంధం కారణంగా ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యి రోడ్డున పడుతున్న కూడా సమాజంలో ఉండే కొందరిలో మార్పు అనేదే లేకుండా వివాహేతర సంబంధానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు అనడానికి ఇటీవల కాలంలో అనేక సంఘటనలు నిదర్శనం. వివాహేతర సంబంధాలు కుటుంబాల పరువును బజారుకీడుస్తున్నాయి. పచ్చని కాపురాల్లో చిచ్చు రేపుతున్నాయి. కలకాలం కలిసి ఉండాల్సిన జీవితాల్లో శోకాన్ని నింపుతున్నాయి. వివాహేతర సంబంధాలతో కుటుంబ పోషణ మరిచిన భర్తలకు భార్యలు దేహశుద్ధి చేస్తున్న ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. న్యాయం చేయలంటూ పతి కోసం పత్నిలు న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. మరి అక్రమ సంబందాలు పెట్టుకున్న భర్తలకు, భార్యలు చెప్పుదెబ్బలతో బుద్ధి చెప్పారు.

అక్రమ సంబందాలు కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నాయి. మనుషుల ప్రాణాలను సైతం బలి తీసుకున్న ఘటనలు చాలనే ఉన్నాయి. ఏడు అడుగుల బంధాన్ని పక్కన పెట్టి అక్రమ సంబంధాలు పెట్టుకున్న వారి జీవితాలు చివరకు విషాదంతోనే ముగుసున్నాయి. ఇటివల అక్రమ సంబందాలు పెట్టుకున్న భర్తలను రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్న ఘటనలు అందరిని ఆలోచనలో పడేసాయి. భార్య భర్తల పవిత్ర సంబందాలు ఎటు వెళ్తున్నాయన్న ప్రశ్నలు లేవనెత్తేలా చేస్తున్నాయి. వివాహేతర సంబంధాలు, అనుమానం పెనుభూతంగా మారి దారుణాలు చోటుచేసుకుంటున్నాయి. జీవితాంతం కష్ట సుఖాల్లో తోడుగా నిలవాల్సిన ఉండి.. సాఫీగా సాగల్సిన సంసారాలను వివాహేతర సంబంధాలు విచ్చిన్నం చేస్తున్నాయి. తమ సుఖాలకు అడ్డువస్తున్నారని, ఇతరులతో సన్నిహితంగా వ్యవహరిస్తున్నారని పగతో, ప్రతీకారంతో జీవిత భాగస్థులనే బలి చేసుకుంటున్నారు. ఇటువంటి ఘటనలు ఇటీవల పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. మనస్పర్థలు, కుటుంబ బాధ్యతల వల్ల చాలామంది జీవిత భాగస్వామి ప్రేమను, ఆదరణను పొందలేక పోతున్నారు. ఇటువంటి తరుణంలో కొంతమందితో సన్నిహితంగా మెలుగుతున్నారు. అవి వివాహేతర సంబంధాలకు దారితీస్తున్నాయి. అదే జీవితం అనుకొని అయిన వారికి మోసం చేస్తున్నారు. తమ గుట్టు తెలిసేసరికి తట్టుకోలేకపోతున్నారు. తన సుఖ జీవితానికి అడ్డువస్తున్నారని ప్రాణాలు తీసేందుకు సిద్ధపడుతున్నారు. తప్పు కప్పిపుచ్చుకునేందుకు తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. అనైతిక బంధం మత్తులో అఘాయిత్యాలకు తెగబడుతున్నారు. జీవిత భాగస్వామితో ఉంటూనే అత్యంత కర్కశంగా హతమారుస్తున్నారు. చాలావరకూ ఘటనలు జరుగుతున్నా.. వెలుగుచూస్తున్నవి కొన్నే. కుటుంబాల పరువు బజారున పడుతుందని చాలా మంది గ్రామ పెద్దల పంచాయితీతో కథను సుఖాతం చేస్తున్నారు. చిన్నపాటి కుటుంబ కలహాలు, ఆస్తి తగదాలు, వివాహేతర సంబంధాలు, భూ వివాదాలతో సొంతవారినే కడతేరుస్తున్నారు. రక్తసంబంధీకులే రక్తం కళ్లజూస్తున్నారంటే అనుబంధాలు ఏ మేరకు దెబ్బతింటున్నాయే అర్థమవుతోంది. స్థిరాస్తి తగదాలతో పాటు డబ్బుల గొడవలు, వివాహేతర సంబంధాల విషయంలో కుటుంబాల్లో తలెత్తుతున్న సంస్కృతి పెరుగుతోంది. అయినవారే కత్తులు దూస్తున్నారు. చిన్నపాటి కుటుంబ కలహాలు, ఆస్తి తగదాలు, వివాహేతర సంబంధాలు, భూ వివాదాలతో సొంతవారినే కడతేరుస్తున్నారు. రక్తసంబంధీకులే రక్తం కళ్లజూస్తున్నారంటే అనుబంధాలు ఏ మేరకు దెబ్బతింటున్నాయే అర్థమవుతోంది. స్థిరాస్తి తగదాలతో పాటు డబ్బుల గొడవలు, వివాహేతర సంబంధాల విషయంలో కుటుంబాల్లో తలెత్తుతున్న వివాదాలు హత్యలకు దారి తీస్తున్నాయి. కట్టుకున్న వారినే కడతేర్చగా, కన్న వారిని కొడుకులే హత్య చేయడం, కొడుకులను తల్లిదండ్రులు చంపడం, తోడబుట్టిన వాడిని చంపుకోవడం ఇలాంటి సంఘటనలు సమాజానికి మాయనిమచ్చగా మిగులుతున్నాయి. హత్యలతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. చనిపోయిన వారిపై ఆధారపడ్డ వారు అనాథలుగా మారుతుండగా చంపిన వారు జైలు పాలవుతున్నారు. దీంతో ఇరు కుటుంబాలు ఇబ్బందుల్లో పడుతున్నాయి.

**పిల్లలకు శాపం...** హత్య కేసుల్లో తల్లిదండ్రుల్లో ఒకరు హతం కావడం, మరొకరు జైలుపాలు కావడంతో పిల్లలు అనాథలుగా మారుతున్నారు. బంధువులు తాత్కాలికంగా ఆదరిస్తున్నా.. తల్లిదండ్రులపై ఉన్న అపవాదు పిల్లలను జీవితాంతం వెంటాడుతోంది. వారి ఎవరి ఆదరణకు నోచుకోకుండా అన్యాయానికి గురవుతున్నారు. వివాహేతర సంబంధాలు ఏర్పరచుకున్న వ్యక్తులతో పాటు హత్యతో పాలుపంచుకునే వారి కుటుంబాలు కూడా విచ్చిన్నమవుతున్నాయి.

**బాల్య వివాహాలతో ఇక్కట్లు...** ఈ పరిస్థితికి చుట్టూ ఉన్న పరిస్థితులు కారణమవుతున్నాయి. బాల్య వివాహాలు కూడా ఈ పరిస్థితికి ప్రధాన కారణమని తెలుస్తోంది. చాలా మంది ఆడపిల్లలు ఇంట్లో ఉండే భారంగా పరిగణించి తల్లిదండ్రులు వివాహ వయసు రాకుండానే పెళ్ళిల్లు చేస్తున్నారు. వరుడి వయసుతో ప్రమేయం లేకుండా ఆస్తిపాస్తులను, జీవితంలో స్థిరపడ్డారన్న కోణంలో ఆలోచించి కట్టబెడుతున్నారు. పాఠశాల నుంచి నేరుగా మెట్టినింట అడుగు పెట్టడంతో అక్కడ అయోమయ వాతావరణానికి గురవుతున్నారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. చిన్న వయసులోనే పిల్లల తల్లిగా మారుతున్నారు. అటు భర్తతో కావాల్సిన సుఖం పొందలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆకర్షణకు గురవుతున్నారు. వివాహేతర సంబంధాల ట్రాప్‌లో పడుతున్నారు.

**అక్రమ సంబంధాలతో సంసారంలో చిచ్చు...** టీవీ సీరియల్స్, సినిమాలు, వాట్సప్, ఫేస్ బుక్, తదితర సోషల్ మీడియాలు సంసారాలపై విపరీతమైన ప్రభావం చూపిస్తున్నాయి. ప్రస్తుతం వస్తున్న సీరియల్స్, సినిమాల్లో ప్రేమ, హింస, అక్రమ సంబంధాలు తదితర కథాంశాలు ప్రసారమవుతున్నాయి. భర్త డ్యూటీ నిమిత్తం ఎక్కడో పని చేసుకొని వారం పది రోజులకోసారి వచ్చే కుటుంబాల్లో, ప్రతిరోజూ ఇంటికి వచ్చే కుటుంబాల్లోనూ ఈ టీవీ సీరియళ్లు, సినిమాలు, సోషల్ మీడియాలో వచ్చే కథలు ఒంటిరిగా ఉండే మహిళలపై విపరీతమైన ప్రభావం చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్రమ సంబంధాలకు దారి తీసి.. చివరికి భర్త, భార్యనే హత్య చేసేంత స్థాయికి చేరుతున్నాయి.

**సంసారాన్ని కూలదీస్తున్న సెక్షన్ 498ఏ కేసులు...** సంసారంలో చిన్న విభేదాలు వచ్చి పోలీస్ స్టేషన్‌కు వెళితే వరకట్న వేధింపుల కేసులు, పెట్టి భర్త, అత్తమామలు, ఆడపడుచులపై కేసులు పెడుతున్నారు. దీని వల్ల మొత్తం కుటుంబం పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. దీంతో ఇరువురి కుటుంబాల్లో ఎడబాటు పెరుగుతోంది. కొంత వరకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి సంసారాలు నిలబెడుతున్న సందర్భాలూ ఉన్నాయి. పెళ్లిళ్లు నిలబడాలంటే ముందుగా వధూవరులు అర్థం చేసుకునేలా కౌన్సెలింగ్ ఇవ్వడం, ముందుగానే ఇరు కుటుంబాల వారు స్థితిగతులు అర్థం చేసుకోవడం, టివి చేయాలని సూచిస్తున్నారు.

**విడిపోతున్న మూడుముళ్లు....** నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి జీవించాల్సిన జంటలు చిన్న చిన్న కారణాలతో మూడుముళ్ల బంధాన్ని తెంచుకుంటున్నారు. కలిసి బతికేందుకు ససేమిరా అంటున్నారు. ఇలా ఒక్కరు ఇద్దరు కాదు.వందల జంటలు
నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి జీవించాల్సిన జంటలు చిన్న చిన్న కారణాలతో మూడుముళ్ల బంధాన్ని తెంచుకుంటున్నారు. కలిసి బతికేందుకు ససేమిరా అంటున్నారు. ఇలా ఒక్కరు ఇద్దరు కాదు.. వందల జంటలు నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి జీవించాల్సిన జంటలు చిన్న చిన్న కారణాలతో మూడుముళ్ల బంధాన్ని తెంచుకుంటున్నారు. కలిసి బతికేందుకు ససేమిరా అంటున్నారు. ఇలా ఒక్కరు ఇద్దరు కాదు.. వందల జంటలు ఈ బాట పడుతున్నాయి. టెక్నాలజీ అత్యంత వేగంగా పెరుగుతుండటంతో ఉద్యోగాల పేరిట దూరదూర ప్రాంతాలకు వెళుతున్నారు. దీంతో ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్నాయి. భార్యాభర్తల మధ్య అహం.. అపార్థం, అనుమానాలు.. ఒకరిపై ఒకరికి అపనమ్మకాలతో విభేదాలు వస్తున్నాయి. నాలుగు గోడల మధ్య సర్దుకుపోవాల్సిన బంధాలు చాలావరకు రోడ్డున పడుతున్నాయి. చిన్న సమస్య కూడా చివరికి పెద్ద గాలివానలా మారుతోంది. భార్య భర్తల మధ్య అగాధం పెరిగి చివరికి విడిపోయేందుకు సిద్ధమై పోలీసుస్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లే కాదు.. ప్రేమించి పెళ్లి చేసుకున్న వారి పరిస్థితి కూడా మూన్నాళ్ల ముచ్చటగా తయారవుతోంది. క్షణికావేశంలో పంతాలకు పోయి బంధాలను తెంచుకుంటున్న దంపతుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. దంపతుల మధ్య విబే?ధాలు వారి పిల్లలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. భార్యభర్తల మధ్య విబేధాలు వచ్చినప్పుడు వారి వారి తల్లిదండ్రులు రెండు వైపులా నచ్చచెప్పి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంది. అలా కాకుండా ఎక్కువ శాతం తల్లిదండ్రులు తమ పిల్లలనే రెచ్చగొడుతుండడంతో అనేక మంది తమ సంసారాన్ని చేజేతులా నాశనం చేసుకుని విడిపోతున్నారు.

- నాయుడుపేట, మేజర్‌న్యూస్

## జాతీయ షెడ్యూల్ కులాల సంక్షేమ మండలి సభ్యుడిగా మించల ప్రదీప్ నియామకం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జాతీయ షెడ్యూల్ కులాల సంక్షేమ పథకాల అమలు మండలి సభ్యుడిగా తిరుపతికి చెందిన మించల ప్రదీప్ ను నియమిస్తూ ఆ సంస్థ సంయుక్త కార్యదర్శి వి ప్రసాద్ ఉత్తర్వుల ద్వారా తెలియజేశారు. గతంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ సభ్యుడిగా రెండు పర్యాయాలు,ఆహార భద్రత,తనిఖీ,నాణ్యత పంపిణీ, మంత్రిత్వ శాఖలో మించల ప్రదీప్ పని చేశారు. జాతీయ స్థాయిలో పనిచేసే ఈ కమిటీకి రెండేళ్లు పాటు కొనసాగుతారని తెలిపారు. బహుజనులు అనాదిగా అధికారానికి దూరమై,విద్యా,వైద్య క్రీడా ప్రైవేట్,వ్యాపారం వెనుకబడి ఇప్పటికి పేద బతుకులు బతుకుతున్నారని అలాంటివారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే సంక్షేమ ఫలాలు ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని మించల ప్రదీప్ కోరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మించల ప్రదీప్ మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు మించల ప్రదీప్ ను శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## పంట కాలువ పరిశీలన



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జువ్వలపాలెం పంట కాలవ ఆక్రమణల పై నాయుడుపేట తహసిల్దార్ గీతా వాణి ఆదేశాల మేరకు మండల సర్వేయర్ చరణ్ శనివారం పరిశీలించారు. గతంలోనే పంట కాలువ రక్షణ కొరకు సర్వే చేసి సరిహద్దు రాళ్లు నాటడం జరిగిందని అయితే కొంతమంది రైతులు పంట కాలువ ఆక్రమించి తమ పొలాల్లోకి కలుపుకొని ఉన్నారని రైతులు స్వచ్ఛందంగా తమ పొలాల దగ్గరున్న పంట కాలువను పూడిక తీసి కబ్జాకు గురి కాకుండా చొరవ చూపాలనికోరారు .లేనిపక్షంలో పంటకాలను ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు త్వరలోనే పంట కాలువలు,ఆక్రమణలు ప్రభుత్వ భూములు కబ్జాలపై సమగ్ర నివేదికను తయారుచేసి తహసిల్దార్‌కు అందచేయటంజరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు చాపల వెంకటేశ్వర్లు న్యాయవాది చంద్రగిరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు ను వేగవంతం చేయాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని గంగాధర నెల్లూరు నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబరు 26 నుండి ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. సభ్యత్వ నమోదు యధావిదంగా వంద రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. చనిపోయిన కార్యకర్తలకు మట్టి పనుల నిమిత్తం 10 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదు తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సదుపాయం కింద రెండు లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు వర్తించే విధంగా కార్యకర్తలకు టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కంచి రాజేంద్ర కుటుంబాన్ని ఆదుకోండి

**- సంఘ సంస్కరణ కర్త కలవగుంట భరత్ రెడ్డి**



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం దొమ్మరపాళెం వద్ద ఇసుక ట్రాక్టరు ప్రమాదంలో దుర్మరణం చెందిన కంచి రాజేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి డిమాండు చేశారు. తొట్టంబేడు మండలం చియ్యవరంలో గల రాజేంద్ర భార్య గురవమ్మను శనివారం ఆయన పరామర్శించి ఓదార్చారు. ప్రమాదంలో మృతి చెందిన రాజేంద్ర, చైతన్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరుకున్నారు. తొట్టంబేడు తహసీల్దారుతో ఫోన్ లో మాట్లాడి. గురవమ్మకు ప్రభుత్వం నుంచి త్వరగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి సజీవ దహనం



**పెళ్లకూరు. మేజర్‌న్యూస్:** ఓవర్ ట్రాక్ చేసే క్రమంలో ముందు ఉన్న లారీ ని ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో వ్యక్తి సజీవ దహనమైన ఘటన నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి మండలంలోని టెంకాయతోపు వద్ద శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది.స్థానికుల సహాయంతో సమాచారం అందుకున్న స్థానిక కె.నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.పోలీసుల కథనం మేరకు మండలంలోని టెంకాయతోపు వద్ద పూతలపట్టు నుండి రాజమండ్రి కి మాజా లోడ్డుతో వెళ్తున్న లారీ ని మైసూరు నుండి కోలకత్తా కి వెళ్తున్న కంటైనర్ లారీ ఓవర్ ట్రాక్ చేసే క్రమంలో ముందు ఉన్న మాజా లారిని ఢీ కొంది. దీంతో కంటైనర్ లారిలో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో కంటైనర్ లారీ డ్రైవర్ కోలకత్తా రాష్ట్రానికి చెందిన సరఫరాజ్ (19 ) అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కంటైనర్ లారీ ముందు భాగం మొత్తం కాలిపోయింది.దీంతో మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె నాగరాజు తెలిపారు.

### రాజధానిలో వీఐపీలు, మంత్రులు

## ఎన్నెన్ని ఎకరాలు పొలాలు కొన్నారో ఆ వివరాలు బయట పెట్టాలి




**తిరుపతి రెవెన్యూ: మేజర్‌న్యూస్:** రాజధాని అమరావతిలో ఎంతమంది వీఐపీలు, మంత్రులు ఎన్నెన్ని ఎకరాలు పొలాలు కొన్నారో ఆ వివరాలు బయట పెట్టాలి. అమరావతికి 50 వేల ఎకరాలు కావాలా? ఓ చంద్రబాబూ... ఎందుకయ్యా అన్ని వేల ఎకరాలు అవసరమా? దేశ రాజధాని ఢిల్లీ కట్టడానికి 17 వేల ఎకరాల్లో పూర్తి చేశారు. దాదాపు 100 సంవత్సరాలు పట్టింది ఢిల్లీ రాజధాని నగరం నిర్మాణానికి. నీ కొడుకు లోకేష్ అమెరికాకి అప్పుడప్పుడు వెళ్తాడు. అమెరికాలో న్యూయార్క్ అనే సిటీ 14000 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణమైంది. 300 సంవత్సరాలు పట్టింది న్యూయార్క్ సిటీ పూర్తి కావడానికి. 12 వేల కోట్ల రూపాయలు హడ్కో దగ్గర అప్పు తెచ్చావు. ఎంత వడ్డీకి తెచ్చావు? ప్రజలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. కృష్ణానదిలో అమరావతి కడుతున్నావు. 100 మీటర్లలోతు నుంచి పిల్లర్లు పైకి లేపి భవనాలు కట్టాలంటే ఎంత ఖర్చవుతుంది? ఎన్ని సంవత్సరాల్లో అమరావతి పూర్తవుతుంది? చంద్రబాబు నాయుడు నిన్న ఓ ఇంటర్వ్యూలో నేనెవరిపైనా కక్ష సాధింపు చర్యలకు పాల్పడనని, పాపాలు చేయలేదని అన్నాడు. తిరుపతి పుణ్యక్షేత్రంలో ఏడు వేల ఎనిమిది మంది నిరుపేద మహిళలకు నాలుగు లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, 292 కోట్లు రూపాయలు దారి మళ్లించిన మాట వాస్తవం కాదా? నిరుపేద మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకుండా అడ్డుకున్న పాపం నీదా? లేక బిజెపిదా? మేమిచ్చిన 7008 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకు నెల రోజుల్లో పరిష్కారం చేయకుంటే, తిరుపతి పుణ్యక్షేత్రంలో 50 వార్డుల్లో తిరుగుతా. నీ పాపాలు, నీ కక్ష సాధింపులు ప్రజలందరికీ తెలియజేస్తా. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్, రవి, రావణ్, తేజోవతి, శాంతి యాదవ్, ముని శోభ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బందోబస్తు నడుమ మండల సమావేశం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో లీలా మాధురి ఏర్పాటు చేయడం జరిగింది మండలం ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు అందరూ వైసిపి వారే కావడంతో వారిని సమావేశానికి రానివ్వకుండా టిడిపి శ్రేణులు అడ్డుకుంటారనే ఉద్దేశంతో అర్బన్ సీఐ శ్రీనివాసులు నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది పోలీసుల వలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు ఎంపీడీవో లీల మాధురి మాట్లాడుతూ సమావేశంలో శాఖల వారి ప్రోగ్రెస్‌లో ఉన్న అంశాలను సమావేశం దృష్టికి తేవాలని అధికారులును కోరడం జరిగింది అధికారులు వారి వారి శాఖలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమావేశంలో పేర్కొనడం జరిగింది ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి మాట్లాడగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి కలుగజేసుకుని మీ శాఖలో జరుగుతున్న అంశాలను



ఎంపీపీ జడ్పిటిసి స్థానిక ప్రజాప్రతినిధులుకు తెలియకుండానే నిర్వహిస్తున్నారు అన్నారు మొన్నటికి మొన్న మాకు తెలియకుండానే ఉలవలు పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమని హెచ్చరించడం జరిగింది ఇలా జరగకుండా అధికారులు జాగ్రత్త పాటించాలని తెలియజేశారు అలాగే పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ చందన మాట్లాడుతుండగా మండలంలోని గ్రామాల్లో నీళ్లు సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కొత్త బోర్లు ఏర్పాటు చేయాలని ఎంపీపీ భాస్కర్ రెడ్డి సూచించడం జరిగింది అదేవిధంగా విద్యాశాఖలో కాళీ ఉన్న 33 టీచర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు లేని కారణంగా విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల వైపు చూస్తున్నారని ఎంఈఓ కు సూచించడం జరిగింది ఎంఈఓ దీనిపై దృష్టి సాధించి జిల్లా అధికారులతో మాట్లాడటం జరుగుతుందని తెలియజేశారు అన్ని శాఖల అధికారులు తమ శాఖల్లో జరిగే అన్ని అభివృద్ధి కార్యక్రమాలను మండల ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఎంపీటీసీలకు తెలియజేయవలసిన అవసరం ఉందని తద్వారా మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అధికారులకు ఎంపీపీ సూచించడం జరిగింది ప్రశాంతంగా సమావేశం ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సరోజమ్మ ఈశ్వరమ్మ, మండల్ కోఆప్షన్ సభ్యులు బావజాన్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ టీడీపీ సభ్యులుగా చేరండి

**-మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు శనివారం ప్రారంభించారు. లక్ష రూపాయలు సభ్యత్వాలు చేర్పించారు. ఎస్సీవి నాయుడు. టీ ప్రకాష్ నాయుడు లక్ష రూపాయలు సభ్యత్వం తీసుకోవడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అనేక మంది తెలుగుదేశం సభ్యులచే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత 135 రోజులుగా నిర్వహించిన సేవా కార్యక్రమాలను. రాష్ట్ర అభివృద్ధికై చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు. నాయకులు పార్టీ నాయకులు నిర్వహించాలని కోరారు. రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించే విధంగా ఈ సభ్యత నమోదు కార్యక్రమం దోహదపడుతుంది. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుని స్వీకరించాలన్నారు. తెలుగుదేశం సభ్యత నమోదు స్వీకరించిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు ప్రమాద భీమా వర్తిస్తుందని తెలియజేశారు. ప్రస్తుతం వైకాపా పార్టీ తాము అధికారంలో రావాలని అనేక కుట్రలు పన్నుతుందని. వైకాపాని రాష్ట్రం నుంచి పారదోలి విధంగా. తెలుగుదేశం నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్వీకరించి రానున్న ఎన్నికలల్లో కృషితో తెలుగుదేశం పార్టీని గెలుపొందించాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వంలో నేడు ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూ ముందుకు పోతుందని. ఇదేవిధంగా రాష్ట్రంలో దేశంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడు అఖండ మెజార్టీతో గెలుపొందుతూ దేశ అభివృద్ధిని అయ్యేవిధంగా కృషి చేస్తుందని తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని స్వీకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జి మోహన్ నాయుడు. సత్రవాడ ప్రవీణ్. జి భాస్కర్ నాయుడు. టీ ప్రకాష్ నాయుడు. నారాయణ యాదవ్. కొనతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు. మాజీ సర్పంచ్ హరిబాబు నాయుడు. సురేష్ నాయుడు. కయ్యూరి శివ. వెంకట రాఘవరెడ్డి. ముని రాజమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చవట గుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి శనివారం విశేష పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి భజన బృందం ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి ఉభయదారులకు ఆలయ మర్యాదలు చేశారు.



## మినీ గోకులంకు శంఖుస్థాపన



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తొణుకు మాల గ్రామంలో మినీ గోకులం నిర్మాన పనులకు శంఖుస్థాపన చేశారు. శనివారం ఉదయం సర్పంచ్ త్రివిక్రమ్‌చే గోకులంకి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, గ్రామ ఉపసర్పంచ్ అరిపినేటి విజయ భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాగి చంద్రయ్య, మదనం బేటి భీమా చారి, గ్రామ కార్యదర్శి కావాలి వెంకట్రామయ్య, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినయ్ మొగిలి గుంట, గోవిందు సురేష్, ఎపిఓ గిరి, ఇసి చలపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్బన్ మార్కెట్‌ను సందర్శించిన నెలవల రాజేష్, 786 రఫీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పొదుపు సంఘాల మహిళలు స్వశక్తితో ఎదగాలని, చేతి కలలను ప్రోత్సహిస్తూ వారు జీవనోపాధిని పెంచుకోవాలని ముఖ్య ఉద్దేశంతో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం.. వారికి ప్రోత్సాహం అందిస్తుంది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేట గడియారం సెంటర్ వద్ద పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుళ్ళూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నెలవల రాజేష్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ లు పాల్గొని పలు రకాల చేతి కళలతో ఏర్పాటు చేసిన వస్తువులను, వస్త్రాలను సందర్శించారు. స్వశక్తితో ఎదిగే ప్రతి మహిళకు ప్రభుత్వం రుణాలను అందిస్తుందని, తద్వారా మహిళలు జీవనోపాధిని పెంచుకునే అవకాశం మరింత ఉంటుందని వారు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ

## అవగాహన పెంపొందించుకోవాలి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగా హను పెంపొందించుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉం దని మండల వ్యవసాయది ,కారిణి స్రవంతి అన్నారు. మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామ రైతు సేవా కేంద్రం నందు సమాచార హక్కు చట్టం -2005 పై మండల స్థాయి గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై పూర్తిగా అవగాహన కల్పించి వివిధ సెక్షణలను 4(1)(సి ) ప్రకారం కార్యాలయం ఆవరణం లో సమాచారం హక్కు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పౌర సమాచార అధికారి పేరు. హోదా. మొబైల్ నెంబర్, సహాయ పౌర సమాచార అధికారి పేరు, హోదా, మొబైల్ నెంబర్, స్పష్టంగా కనిపించే విదంగా ప్రదర్శిం చాలని తెలియచేసారు. సెక్షన్ 7 లో కాల పరిమితిని కూలంకషంగా వివరించారు సెక్షన్ 19 (1) ప్రకారం పై స్థాయి అధికారులు అప్పీల్ చేసుకోవచ్చు అన్నారు. సెక్షన్ 20(1)(2) ప్రకారం సమాచారం పూర్తి స్థాయిలో లేదా సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సమాచారాధికారిపై జరిమానా. క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రైతు సేవ కేంద్రాల వ్యసాయ, ఉద్యాన సహాయకులు, ప్రకృతి వ్యసాయ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## రైలు డీ కొని వ్యక్తి మృతి



**తడ, మేజర్‌న్యూస్:** తడ రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం గ్రామానికి చెందిన ప్రభాకర్ (45) అపాచీ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. పరిశ్రమ లో విధులు ముగించుకుని సూళ్లూరుపేటకు పనిమీద వెళ్లి మెమో రైలులో తడ కు వస్తూ రైల్వే స్టేషన్ లో దిగి పట్టాలు దాటుతుండగా చెన్నై నుండి సూళ్లూరుపేట వైపు వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలు డి కొట్టడంతో ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు దీంతో రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కారు ఢీకొని వ్యక్తికి గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని భీమ గాని పల్లి పంచాయతీ కమతంపల్లి గ్రామానికిచెందిన కుమార్(33) మదనపల్లి రోడ్ లోని టీవీఎస్ షోరూం దగ్గర కారు ఢీకొని శనివారంగాయపడ్డాడు అతన్ని ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు.

## ఎలిజబెత్ భౌతిక కాయానికి మాజీమంత్రి రోజా నివాళులు



**నగరి, మేజర్‌న్యూస్:** నింద్ర ఎలిజబెత్ భౌతిక కాయానికి మాజీమంత్రి రోజా నివాళులర్పించారు. శనివారం నింద్ర మండలం నందు ఏపీ సాహిత్య అకాడమీ మాజీ- డైరెక్టర్ పి.ఎస్. జయశ్రీ శ్యామ్ లాల్ తల్లి ఎలిజబెత్ మరణించడంతో ఇంటి నందు శనివారం భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి రోజా. ఈ కార్యక్రమంలో మండలం ప్రజా ప్రతినిధులు, పార్టీ కన్వీనర్, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ వేధింపులకు సంఘమిత్ర ఆత్మహత్యాయత్నం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో అధికారపార్టీ నేతలు వేధింపులు తాళలేక తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ సంఘమిత్రగా పనిచేస్తున్న రేవతి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. బంధువులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆత్మహత్యాయత్నం చేయబోయే మునుపు విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. బాధితురాలి కథనం మేరకు. తాటిపర్తి పంచాయతీ సంఘమిత్రగా రేవతి గత 16 ఏళ్లుగా సేవలందిస్తోంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక టీడీపీ నేతలు రేవతిని తొలగించాలని అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఆమెకు వ్యతిరేకంగా గ్రామస్తులు వద్ద అబద్ధపు సంతకాలు చేయించారు. రేవతి ఉండగానే మరొకరిని సంఘమిత్రగా పెట్టి పనులు చేయించారు. ఇదంతా తెలుసుకున్న రేవతి తనకు న్యాయం చేయాలనీ, తొలగించకుండా చూడాలని పలుమార్లు స్థానిక అధికార నేతలు మొదలుకొని మండల నేతలు చుట్టూ తిరిగింది. అధికారులను వేడుకుంది. ఎమ్మెల్యే గడప తొక్కింది. అయినా ఆమెకు న్యాయం జరగలేదు. కొత్తగా వచ్చిన మహిళా ఏపీఎంకు తన సమస్యను విన్నవించినా ఆమె కూటమి నేతల మాటకే కొమ్ముకాయడంతో తీవ్ర మనస్తాపానికి గురై శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. రేవతికి సీఐటీయూ పరామర్శ అధికార పార్టీ నేతలు వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేవతిని సీఐటీయూ నాయకులు పరామర్శించారు. కూటమి ప్రభుత్వంలో చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయనీ. ముఖ్యంగా దళితులు ఉద్యోగాలు కోల్పోతున్నారంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగినా నేతలకు. అధికారులకు ఏమాత్రం పట్టలేదని జిల్లా కార్యదర్శి గురవయ్య మండిపడ్డారు. ఫలితంగానే సంఘమిత్రలు. అంగన్వాడీలు అధికార వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వ నేతల్లో మార్పు రావాలని, రేవతికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంధం మణి. వెంకటేష్ పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి : చల్లా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం పుంగునూరు నియోజకవర్గం రొంపిచర్ల మండలం బండ కింద పల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పుంగునూరు నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి ఒక కుటుంబంలోనూ సభ్యత్వం నమోదు ఉండే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు గతంలో దేశంలో ఏ రాజకీయ పార్టీ ఆలోచన చేయని విధంగా యువ నేత నారా లోకేష్ బాబు కార్యకర్తల



ప్రయోజనాల కొరకు ఆలోచన చేసి 100 రూపాయలు చెల్లించి పార్టీసభ్యత్వంతో గతంలోనే కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా ఇచ్చి ఆ కుటుంబంలో భరోసా నింపే విధంగా వేలాది మంది కార్యకర్తలకు ప్రయోజనం చేకూరినట్లు చేశారన్నారు. నూతన సభ్యత్వం విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షలు అంతక్రియలు ఖర్చు పదివేల రూపాయలు వర్తిస్తుంది అని తెలియజేశారు .నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలు అందరూ దృష్టి పెట్టి ఎక్కువ సంఖ్యలో నమోదు చేయించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నిజాయితీ నిబద్ధత పారదర్శవంతమైనటువంటి ప్రజాస్వామ్యతమైనటువంటి పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించేటటువంటి ప్రభుత్వం తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వంలో ఉన్న ప్రభుత్వ అని ప్రజలందరికీ తెలియపరచాలని కోరారు. టిడిపి ప్రభుత్వం సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్లు పరిశీలన



**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన సిమెంట్ రోడ్లు నిర్మాణం పనుల్లో భాగంగా పూతలపట్టు మండల పరిధిలోని ఎర్రచెరువు పల్లి, పాటురు, పూతలపట్టు తదితరగ్రామ పంచాయతీల్లో రూ.33 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఏడు సిమెంట్ రోడ్లు అభివృద్ధి పనులును శనివారం జిల్లా నీటి యాజ మాన్య సంస్థ పథక సంచాలకులు ఏ. రవికుమార్ పరిశీలించారు. అదేవిధంగా పాటూరు గ్రామపంచాయతీలో మామిడి తోటల పెంప కంలో రింగ్ ట్రెంచ్ నుంచి పనులు పరిశీలించి వేతన దారులతో సకా లంలో వేతనాలు వస్తున్నాయా లేదా రోజు వారి వేతనం ఎంత వస్తున్నాది అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సాంకేతిక సహాయకుల వారిచేత వేతన దారుల సమక్షంలో జరిగిన పనిని కొలతలు తీయగా వేతనదారులకు ఒక్కొక్కరికి రూ. 291లు గిట్టుబాటు అయ్యే విధంగా పనిచేశారు. అలాగే పండ్ల తోటల పెంపకం పరిపాలన ఉత్తర్వులు తీసుకుని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడిబి. సుబ్రహ్మణ్యం, పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించిన వర్క్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం స్థానిక టిఏలు పూర్ణ, శ్రీహరి, సంబంధిత క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల ఆక్రమణ అంటున్న అటవీ శాఖ!

**- రెవెన్యూ వారు పట్టా ఇచ్చారంటున్న బాధితులు**

**- వ్యక్తిగత కక్ష్యలతో ఇలా చేశారు అంటున్న గంగిరెడ్డి**

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీ,దిగువ పల్లి రెవిన్యూ నందు దిగువ పల్లికి చెందిన వి.దేవేంద్ర భార్య వి.శ్యామల కు రెవిన్యూ వారు దిగువపల్లి రెవిన్యూ పైకి సర్వే నెంబర్ 641/4 నందు విస్తీర్ణం 1.0 ఎకరం డి.ఫాం పట్టాఇచ్చారని,ఖాతా నెంబర్ 1403 గా ఉందని దేవేంద్ర అతని కుటుంబ సభ్యులు,అతని అన్న గంగిరెడ్డి బోరువేస్తున్నారని తెలుసుకొని ఫారెస్ట్ అధికారులు వెళ్ళి సర్వే నిర్వహించారు. సదరు భూమి అటవీ ప్రాంతానికి చెందినదని,బోరు బండిని ఫారెస్ట్ రేంజ్ అధికారి గొల్ల శ్రీనివాసులు తన సిబ్బంది తో కలసి సీజ్ చేయడం జరిగిందని, దీనికి కారకులైన గంగిరెడ్డి పై అటవీ సంరక్షణ చట్టం ప్రకారం కేసునమోదు చేశామని, సదరు భూ సమస్య ఎప్పటి నుండో అటవీ మరియు రెవిన్యూ మద్య ఉందని,అటువంటి భూమిని ఆక్రమణ చేశారని,సదరు భూమి అటవీ శాఖకు చెందినదా లేదా బఫర్ జోన్ లో ఉందా లేక రెవిన్యూ కు చెందినదా అనే విషయం జాయింట్ సర్వే ద్వారా తెలియజేస్తామని, కావున కేసునమోదుచేశామని ఆయన తెల్పారు.

**తహశీల్దార్ వివరణ:** ఈ మద్య ఎన్నికల ముందు కొంతమందికి రెండవ విడత అసైన్ మెంట్ భూములకు పట్టాలిచ్చారని, వాటిని ఇంకా పంపిణీ చేయలేదని,సదరు భూమి రెవిన్యూ దా,లేక అటవీ శాఖ దా అనే విషయం జాయింట్ సర్వే చేయించి తెలియజేస్తామన్నారు.

**బాధిత గంగిరెడ్డి వివరణ:** దిగువపల్లి రెవిన్యూలో గత ప్రభుత్వం రైతులకు పట్టాలిచ్చినదని,సర్వే నెంబర్ 641/4, ఖాత నెంబర్ 1403 అని ఈ భూమి నా తమ్ముడు దేవేంద్ర భార్య శ్యామల పేరున ఆన్ లైన్ వన్ బి కూడా వస్తుందని,ఈ మద్య బోయకొండ దేవస్థానం నందు అక్రమంగా మా టెండర్లు లాక్కున్నారని స్టేట్మెంట్ ఇచ్చానని నా పైన వ్యక్తిగత కక్ష్యలతోనే కొందరు ఇటువంటి కార్యక్రమాలు చేయిస్తున్నారని ఆయన అన్నారు.





# టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మొదటి సారిగా లక్ష రూపాయలు చెల్లించి టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టు తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. యర్రావారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీకి చేరుకున్న ఎమ్మెల్యే శాలువా కప్పి గజమాలతో సత్క రించారు. మహిళలు మంగళ హారతులతో, యువకులు గుమ్మడి కాయతో దిష్టి తీసి గ్రామంలోకి ఆహ్వానం పలికారు. అక్టోబర్ 26న





సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్తకి చేరవేసి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, రూ.100లతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5లక్షలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు అభిమానులకు సానుభూతి పరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతరులు పాల్గొన్నారు.

## హరిప్రసాద్ హత్య కేసులో
# 14 మంది ముద్దాయిలు అరెస్టు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, నాంచారం పేటలో ఈనెల 22వ తేదీన జరిగిన మల్లారపు హరి ప్రసాద్ హత్య కేసులో 14 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. చిల్లకూరు పోలీస్ స్టేషన్ శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవి మోహనాచారి వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ అగ్ర వర్ణాలకు చెందిన వైకాపా నాయకులు కొంతమంది, నాంచారం పేటకు చెందిన కొంతమంది యువకులతో కలిసి అదే గ్రామానికి చెందిన కాటయ్య ఇంటిపై పెట్రోల్‌తో దాడిచేసి హరిప్రసాద్ హత్యను చేశారని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం నాలుగు కేసులు నమోదు చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని నాలుగు బృందాలుగా ఏర్పడి కేసును చేదించినట్లు వెల్లడించారు. ఈ హత్య కేసులో ప్రమేయమున్న మరికొందరు ముద్దాయిలను త్వరలో అదుపులోకి తీసుకుంటామని, గ్రామాల్లో ఘర్షణ వాతావరణం అల్లర్లకు కారణమైతే ఎటువంటివారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న అందరిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు.



# టీడీపీ లైఫ్ టైం సభ్యత్వం తీసుకున్న వారికి కాఫీ విత్ సీబీఎన్

**ఎస్ఆర్.పురం మండలం ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**

**ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ లైఫ్ టైం సభ్యత్వం తీసుకున్న వారికి కాఫీ విత్ సీబీఎన్ కలిసే అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శనివారం ఎస్ఆర్.పురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుల్లూరు క్రాస్ రోడ్ నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మహిళలు పువ్వుల వర్షంతో బ్యాండ్ మేళాల టపాకాయలతో సవ్వడి చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ లైఫ్ టైం సభ్యత్వం తీసుకుంటే జీవితాంతం తెలుగు దేశం పార్టీ రుణపడి ఉంటుందని అప్పుడు ఏ పదవి కావాలన్నా ఏ నామినేటెడ్ పోస్ట్ కావాలన్నా ఈ లైఫ్ టైం సభ్యత్వం ఉప యోగ పడుతుందని తెలిపారు ఎస్ఆర్ పురం మండలంలో సుమారు 30 మంది కి పైగా లైఫ్‌టైం సభ్యత్వం కోసం పేర్లను నమోదు చేసుకున్నారు. అలాగే సుమారు 15 పంచాయతీలు పైగా సభ్యత్వానికి ఎంత ఖర్చవుతుందో అంతా నేను చూసుకుంటానని నాయకులు ముందుకు వచ్చారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఎస్ఆర్.పురం మండలం నాకు పుట్టిన ఊరుతో సమానం ఎస్ఆర్ పురం మండల ప్రజలు ఎంతో ఆప్యాయంగా అనురాగంగా నన్ను ఆదరిస్తున్నారు మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య పాలసముద్రం టిడిపి సీనియర్ నాయకురాలు ఇందిరమ్మ బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, రిటైర్డ్ ఆర్మీ సుబ్బు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి మాజీ సర్పంచ్ కుప్పయ్య, కొత్తపల్లి సూరి రెడ్డి, ఎస్ఆర్ పురం మాజీ ఎంపీటీసీ గిరి, మాధవ నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు మైనారిటీ నాయకుడు మాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**మీరే పార్టీకి బలం.. బలగం**

**తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, పార్టీ అధ్యక్షుడు డా. సిఆర్ రాజన్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్ పిలుపు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పార్టీ కోసం శ్రమించే కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం, కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం బలగమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. చిత్తూరు నియోజక





వర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మురుకంబట్టు, రూరల్ మండలం బిఎన్ఆర్ పేటలో గుడిపాల మండల కేంద్రంలో శని వారం ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబాలకు అండగా నిలవడం కోసం సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి రూ.5లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. గతంలో రెండు లక్షల ఉన్న బీమా సదుపాయాన్ని రాష్ట్ర మంత్రి లోకేష్ రూ.5లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మట్టి ఖర్చులకు రూ.10వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకంలో రాష్ట్రంలో ఆదర్శ వంతమైన పాలన జరుగుతుందని, ఇదే సమయంలో పార్టీని మరింత పటిష్టం చేయడం, ప్రజల్లోకి తీసు కెళ్లడం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ క్షేత్రస్థాయిలో విస్తృతంగా చేపట్టాలన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో పాటు అభిమానులు, ప్రజల చేత సభ్యత్వ నమోదు చేపించాలన్నారు. గ్రామ, వార్డు స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేసి సభ్యత్వ నమోదులో చిత్తూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారో వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నాయకులు, కార్యకర్తలచే సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మేయర్ అముద, మాజీ ఎమ్మెల్యేలు గాంధీ, ఏఎస్ మనోహర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్, చెరుకూరి వసంత్ కుమార్, కాజూరు బాలాజి, మాజీ మేయర్ కఠారి హేమలత, వెంకిటీల సురేంద్ర కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## తిరుమల రవాణా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధపూజ

**తిరుమల, మేజర్ న్యూస్:** టీటీడీ రవాణా శాఖ తిరుమల విభాగంలో ప్రతి ఏటా నిర్వహించే ఆయుధపూజ శనివారం స్థానిక వర్క్‌షాపులో ఘనంగా జరిగింది. టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలలోని వివిధ టీటీడీ వాహనాలను పుష్పగుచ్చాలు, అరటి తోరణాలతో సంప్రదాయబద్ధంగా అలంకరించారు. శ్రీవారి విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు.రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవో (ఆర్-1) భాస్కర్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇనాం కొత్తూరులో పారిశుద్ధ్య పనులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని ఇనాం కొత్తూరు పంచాయతీలో ఈవోపీఆర్డి పురుషోత్తం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరిగాయి. పంచాయతీలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు శనివారం ముమ్మరం చేశారు. గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇందు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతికి రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**- తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** అమరావతి రైల్వే నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ లో ఆమోదం తెలియజేయడంపై బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్రం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేసే దిశగా అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందజేస్తుందని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు గతంలో ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి అంగీకరించింది. రూ.2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనుంది. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త లైన్ నిర్మించనుంది. అమరావతి నుంచి హైదరాబాద్. చెన్నై. కోల్‌కతాకు నేరుగా అనుసంధానిస్తూ కొత్త లైన్ నిర్మిస్తారు. దీంతో దక్షిణ భారతదేశాన్ని మధ్య. ఉత్తర భారతంతో అనుసంధానం చేయడం మరింత సులువు అవుతుంది. ఈ మార్గం అమరలింగేశ్వర స్వామి. అమరావతి స్థూపం. ధ్యానబుద్ధ. ఉండవల్లి గుహలు మీదుగా వెళుతుంది. మచిలీపట్నం. కృష్ణపట్నం. కాకినాడ పోర్టులకు అనుసంధానిస్తారు. రైల్వే లైన్ నిర్మాణం ద్వారా కూలీలకు 19 లక్షల రోజుల ఉపాధి లభించనుంది. రైల్వే లైన్ నిర్మాణంతో పాటు కాలుష్య నివారణకు చర్యలు చేపట్టారు. 25 లక్షల మొక్కలు నాటుతారు. కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన బ్రిడ్జ్ నిర్మాణం చేపడుతు అన్ని ప్రధాన మెట్రో రైల్వే స్టేషన్లకు అనుసంధానం చేయడం ఇలా అనేక విధాలుగా అమరావతి రైల్వే నిర్మాణం జరగడం బిజెపి నాయకులుగా తమ హర్షం వ్యక్తం చేశారు. రహదారులు ఏర్పాటు చేయడం ఆంధ్రప్రదేశ్ కావాల్సిన సంక్షేమానికి నిధులు మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు పరుగులు తీసే విధంగా కృషి చేస్తుందన్నారు.

## హరిత రాయబారులకు సన్మానం



**శాంతిపురం మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా కలెక్టర్, కుప్పం కడ పథక సంచాలకులు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆదేశాలు మేరకు మండలంలో గత రెండు నెలలుగా జరుగుతున్న డీప్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం శనివారంతో పూర్తయింది. ఈ కార్యక్రమంలో 23 గ్రామ పంచాయతీలలో చేపట్టబడినవి. ముళ్ళ పొదలు తొలగించుట, సైడ్ డ్రైన్ శుభ్రం చేయుట, చెత్త దిబ్బలు మరియు పేడ దిబ్బలు తొలగించుట, ట్యాంకులు శుభ్రపరచుట, క్లోరినేషన్ చేయుట, ఎస్డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ మొదలగు అన్ని కార్యక్రమాలు ఎక్కువ సంఖ్యలో కూలీలను మరియు జెసిబి, ట్రాక్టర్ యంత్రాలను వినియోగించి చేపట్టబడినవి. దీని ద్వారా ఇప్పటివరకు ఈ కార్యక్రమం జరిగిన గ్రామ పంచాయతీలు అన్ని కూడా పరిశుభ్రంగా ఉన్నాయని, అంటువ్యాధులు ప్రబలుటకు అవకాశం లేకుండా కూడా ఈ కార్యక్రమం దోహద పడుతుంది అన్నారు. ఈ రోజు సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం పూర్తయిన సందర్భంగా, 23 గ్రామ పంచాయతీలలోని హరిత రాయబారులను దీపావళి పండుగ కానుకగా నూతన వస్త్రాలతో సన్మానించి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విశ్వనాథ్ , కెనమాకులపల్లి సర్పంచ్ జయరాం, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, మాజీ రెస్కో వైస్ చైర్మెన్ చలపతి, రాళ్ళబూదుగూరు సర్పంచ్ లక్ష్మి మురుగేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.పి.ఆర్.కుమార్ ఈవోపీఆర్డి రవి నాయక్, పంచాయతి కార్యదర్శులు ఆస్పత్ నారాయణ, సర్పంచులు, లక్ష్మీ మరిగేష్ , పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బాబు పై అసత్య ప్రచారం తగదు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి,పరిపాలన దక్షకుడు సీయం నారా చంద్రబాబు నాయుడు ను,టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ ను విమర్శించే స్థాయి ఉమ్మడి నెల్లూరు జిల్లా మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి లేదని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు.మండలంలోని కొత్తూరు గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.క్రమశిక్షణ గలిగిన పార్టీ టిడిపిని నడిపించే సీనియర్ నాయకులు, ఎస్సి నియోజకవర్గాల అభివృద్ధి ధాత కొండేపాటి గంగా ప్రసాద్ పై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో మండలంలో మీరు చేసిన అక్రమాలు, అరాచకాలు ఎవరు చేశారో గుర్తుచేసుకోవాలన్నారు.ఎలాంటి మచ్చ లేని గంగా ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొవాలన్నారు.ఇప్పటికైన తెలుగుదేశం పార్టీ పై బురద చల్లే పక్రియ అపాలన్నారు. లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పాపాడి రాజారెడ్డి,దామెర ప్రసాద్ నాయుడు, అక్కరపల్లి మాధవ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి,గంగా బత్తిన శ్రీనివాసులు,వట్టికుండల శేఖర్ నాయుడు,కృష్ణమ నాయుడు,కృష్ణా రెడ్డి,మురళి నాయుడు,బైన సుబ్రహ్మణ్యం రెడ్డి,పసుపులేటి రవి కుమార్,సిద్దలయ్య నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్,యాగని బెన్నీ,పాలచురు నరేంద్ర యాదవ్,రాపూరు పరిశురామ్, మారాబత్తిన గురవయ్య, పుల్లూరు గురువారెడ్డి,ఉదయ్ నాయుడు,ఆరూరు సుబ్రహ్మణ్యం, తాళ్ల రెడ్డి శ్రీనివాసులు,మేకపిల్ల రవి,మెరూమ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలే వేరు మాఫియా ఒక్కటే - శ్రీకాళహస్తి కార్మిక సంఘాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వాలు వేరైనా ఇసుక మట్టి మాఫియా ఒకటేనని శ్రీకాళహస్తి కార్మిక సంఘాలు నాయకులు అన్నారు. వారంతా సిండికేట్లు కావడంతోనే ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మూడు పువ్వులు. ఆరు కాయలుగా తమ మాఫియా సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నట్లు స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక మాఫియా కు వ్యతిరేకంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాలు నాయకులు శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు వైఎస్ మణి సంయుక్తంగా



మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొట్టంబేడు మండలంలో ఇసుక. మట్టి మాఫియా పేట్రేగిపోతోందన్నారు. కొందరు నాయకులు పార్టీలతో సంబంధం లేకుండా సిండికేట్ గా ఏర్పడి తెల్ల బంగారాన్ని దోచేస్తున్నారని మండిపడ్డారు. ఇసుక మాఫియా దాహానికి తొట్టంబేడు మండలంలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో ఓ తండ్రీ. కొడుకు ఉండడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ వ్యాపారం జరిగిందని ఆరోపించిన కూటమి నేతలు అధికారంలోకొచ్చి నాలుగు నెలలు గడిచిపోతున్నా. ఎందుకు అప్పటి మాఫియా నేతలపై పీడీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇసుక, మట్టి మాఫియాపై ఉక్కు పాదం మోపాలని కోరారు. ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టి ప్రాణాలు కోల్పోయిన కంచి రాజేంద్ర, చైతన్య కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా. రెండెకరాలు సాగుభూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఇసుక, మట్టి మాఫియాకు వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య. గంధం మణి. కుమార్ వెంకటేష్, అన్వర్ బాషా, వెంకటేశ్వర్లు. ఏఐటీయూసీ నాయకులు జనమాల గురవయ్య, పీడీఎస్యూ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 16.50 కోట్లతో అభివృద్ధి పనులు

**- జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటు120 రోజుల్లో నియోజకవర్గంలో 16 కోట్ల యాభై లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరు చేసినట్లు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ అన్నారు. అదేవిధంగా గోకులం కింద పశువుల షెడ్లు నిర్మాణానికి 100 మంజూరు చేసినట్లు తెలిపారు. ఆరు కోట్లతో రైతులకు పనిముట్లు అందించడం జరిగిందన్నారు. త్వరలో నియోజకవర్గంలో పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తానన్నారు. నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ చెందిన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ దిశగా పనిచేస్తున్నారని అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ దిశగా పయనిస్తుందన్నారు. త్వరలో నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రతి మండలంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో దేవుని సమస్యలపై జాయింట్ కలెక్టర్‌తో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు. ప్రతి గ్రామానికి తాను వెళ్లి సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కార దిశగా చేయడం జరుగుతుంది అన్నారు. దీనికి సంబంధించి ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయంలో వచ్చే సమస్యలను అన్నిటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, రమేష్, మాదిరాజు మురళి కృష్ణంరాజు, నేత ఈశ్వర్, మురళి, చంగల్ రాయలు, కుమార్, హేమంత్ రెడ్డి, చంద్రమౌళి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కబడ్డీ జెర్సీలు అందించిన దాతలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి లో చిత్తూరు జిల్లా అండర్ 17 బాలబాలికల కబడ్డీ క్యాంపు నిర్వహిస్తున్నారు.ఈ క్రీడాకారులు క్యాంప్ ముగించుకుని రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు పాల్గొంటారు.ఈ సందర్భంగా 15000 రూపాయల విలువ చేసే జెర్సీలను ప్రముఖ పారిశ్రామికవేత్త కేసీ నవీన్ బాబు, వారి ధర్మపత్ని మౌనిక ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు రెడ్డి వీరు ఇరువురికి పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు వెంకటేష్ రాజేంద్ర మురళి ఈశ్వర్ సుధాకర్ పరిమళ మేడంగారు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కారమె గ్రామసభల ఉద్దేశం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రైతుల సమస్యలు పరిష్కారమే గ్రామ సబల ఉద్దేశం భూముల రీ సర్వేలో ఎదుర్కొన్న సమస్యలను తప్పు ఒప్పులను సరిదిద్దడం కోసమే రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగిందని ప్రతి రైతు భూ సమస్యలు పరిష్కరించడమే గ్రామసభ ఉదేశమని మండల తహసిల్దార్ భగవతి తెలిపారు. కార్వేటి నగరం మండలం కొటార వేడు పంచాయతీలో మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందడం అవసరం లేదని అందరి సమస్యలను విచారణ నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. డిటి స్వరూపారాణి మండల సర్వేయర్ బాబువీఆర్వో గోపీనాథ్ రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన మహిళా వ్యాపారుల శిక్షణ కార్యక్రమం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహిళా ఐసిటి అంచనా ఆవిష్కరణ వైపై శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, అభివృద్ధి కోసం సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ కోసం ఐక్యరాజ్యసమితి ఆసియా పసిఫిక్ శిక్షణ కేంద్రం సంయుక్తంగా మహిళా వ్యాపారస్తులను శక్తివంతంగా చేయడం కోసం మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ శిక్షణకు 39 వ్యాపారులు పాల్గొన్నారు, అందులో 37 మంది ఏపీ నుంచి, తెలంగాణ నుంచి ఇద్దరు, నలుగురు ఎన్జీవోస్ ప్రభుత్వ శాఖల నుంచి వ్యవసాయ విభాగం ప్రతినిధులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 8 సెషన్లు నిర్వహించబడ్డాయి. వీటిలో మహిళా వ్యాపారులను డిజిటల్‌గా శక్తివంతం చేయడం, వ్యాపార కొనసాగింపు ప్రణాళిక, డేటా విశ్లేషణ, ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్, డిజిటల్ సాంకేతికతలు, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలను కవర్ చేశారు. మిసెస్ మారియా జువానిటా ఆర్.మకపగాల్ వ్యాపార ఆవిష్కరణ డిజిటల్ మార్పు ద్వారా మహిళా శక్తివంతీకరణ అనే అంశంపై మాట్లాడారు. మిస్టర్ తానతట్ పటసువాన్ వ్యాపార ఆర్థిక నిర్వహణ బేసిక్స్ గురించి వివరించారు. అనంతరం మిస్టర్ కోహ్ యోయెట్ సియాంగ్ "ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్" అనే వర్చువల్ సెషన్ నిర్వహించి వివిధ డిజిటల్ మార్కెటింగ్ టూల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఫీడ్‌బ్యాక్ సేకరణతో ముగిసింది. అనంతరం విసి ప్రొఫెసర్ వి.ఉమ శిక్షణలో పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు అందజేశారు. రిజిస్టర్ ప్రొఫెసర్ రిజిస్టర్ ఎన్ రజిని,ప్రొఫెసర్ పి. విజయలక్ష్మి, ప్రొఫెసర్ వి.దుర్గాభవాని మహిళలు పాల్గొన్నారు.

# మద్యం షాపు తొలగించకపోతే దాడి చేస్తాం

## మద్యం షాపు వద్ద నిరసనతో ఎస్ఎఫ్ఐ నేతల హెచ్చరిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎంఆర్ పల్లి సర్కిల్ చుట్టుప్రక్కల అత్యధిక కళాశాలల ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో మద్యల షాపు ఏర్పాటు చేయవద్దని, ఏర్పాటు చేస్తే షాపుపై దాడికైనా తాము సిద్దమేనంటూ ఎస్ఎఫ్ఎ నేతలు హెచ్చరించారు. ఎంఆర్ పల్లి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు మద్యం షాపు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి జిల్లాకు అత్యధికంగా మద్యం షాపులు కేటాయించడం దారుణమన్నారు. ఎంఆర్ పల్లి సర్కిల్లో ఏర్పాటు చేసిన మద్యం షాపు చుట్టు పక్కల సుమారు 30 కళాశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలకు సుమారు 20 వేల మంది విద్యార్థులు ఆయా చుట్టు ప్రక్కలు కళాశాలల్లో చదువుతున్నారని గుర్తు చేశారు. ఈ కళాశాలల విద్యార్థులందరూ ఎక్కువ శాతం ఇదే సర్కిల్ నుంచి కళాశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. మద్యం షాపు కారణంగా అక్కడ మద్యం సేవించి తిరిగే వారు విద్యార్థులపై దాడి చేసే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ కళాశాలలు కూడా ఇక్కడే ఉన్నాయని ఆయనకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ సమస్యపై స్పందించి అక్కడున్న మద్యం షాపును తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది విద్యార్థులతో కలిసి రెండు రోజుల్లో ఆ మద్యం షాపును ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. నిరసన అనంతరం వారు ఎక్సైజ్ సీఐ రామచంద్రకు వినతి పత్రం అందజేసి సర్కిల్లోని మద్యం షాపును తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత, నాయకులు అశోక్, వినోద్, నరేంద్ర, తేజ, వీరేష్, హర్షద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి

## -వామపక్ష పార్టీల డిమాండ్




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలనే డిమాండ్ తో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం స్థానిక లీలామహల్ జంక్షన్ సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం సిపిఐ నగర కార్యదర్శులు టి. సుబ్రమణ్యం,విశ్వనాథం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఇరువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలను ప్రజలపై తీవ్ర బారాలు మోపుతుందన్నారు.ప్రజానీకానికం పై మూడు నెలలకే రాష్ట్ర ప్రభుత్వం మోత మోగించిందన్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబో మంటూ ప్రకటించిన టిడిపి కూటమి ప్రభుత్వం 6072కోట్ల భారాన్ని మోపిందన్నారు. 2022 బి23 సంవత్సరానికి ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ (ఎఫ్ పి పి సి ఎ) వసూళ్లకు ట్రూ అప్ చార్జీలు ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీ ఈ ఆర్ సి) అనుమతించింది అన్నారు. ఇప్పటికే అధిక ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజానీకానికి ఇది పెద్ద పెనుబారం అవుతుందన్నారు. డిస్కంలో 8214 కోట్లు ప్రతిపాదిస్తే అందులో 2042 కోట్లు తగ్గించి ఉపశమనం కలిగించినట్లు ఏపీఆర్సి పేర్కొనడం గమనార్హం గా ఉందన్నారు. 2022 ఏప్రిల్ లో వినియోగించిన విద్యుత్ కు ట్రూ ఆప్ చార్జీలను ఈ ఏడాది నవంబరు డిసెంబర్ నెలలో వసూలు చేయబోతున్నారని అన్నారు. 2022 మే నెల ఖర్చును 2025 జనవరి ఫిబ్రవరి నెలలో వసూలు చేస్తారని 2022 జూన్ వినియోగాన్ని 2025 మార్చి ఏప్రిల్ లోను జూలై నెల వినియోగాన్ని 2025 మార్చ్ లో వసూలు చేయబోతున్నారని ఈ విధంగా పథకం ప్రకారం ప్రజల నడ్డి విరిచి ముక్కు పిండి డబ్బులు దండుకునే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,ఈ విధానం తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికే ధరల పెరుగుదల ఉపాధి సన్నగిల్లి ఆదాయం తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ భారం మోపడం అమానుషమని తెలిపారు. ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచిపోయాక అదనంగా చార్జీలు చెల్లించాలన్న ఎఫ్పిపిసిఏ విధానం మోసపూరితమైందని తెలిపారు. ప్రపంచ బ్యాంకు ఆదేశిత విద్యుత్ సంస్కరణలోని దుర్మార్గమైన షరతుల్లో ఇది ముఖ్యమైనదని పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే ఇది 44% పెరుగుదలని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తామని విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తామని ఉమ్మడి మేనిఫెస్టోలో హామీలు ఇచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తగ్గించడం సంగతల ఉంచితే ఇప్పుడు అమాంతం 44 శాతం పెంచడం దారుణమని తెలిపారు. స్మార్ట్ మీటర్ల కొనుగోళ్ల పేరుతో గత ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాన్ని ఈ ప్రభుత్వం కొనసాగించడం దుర్మార్గమని తెలిపారు మాట తప్పి ప్రజలపై వేసిన ట్రూ ఆప్ చార్జిల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో 2000 సంవత్సరంలో బషీర్బాగ్ లో జరిగిన విద్యుత్ పోరాటం స్ఫూర్తితో రాష్ట్రంలోని వామపక్ష పార్టీలన్నీ అదే తరహాలో పోరాడి విద్యుత్ వారానికి వ్యతిరేకంగా చలో విజయవాడ ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జయచంద్ర,సాయి లక్ష్మి, బాలసుబ్రమణ్యం,ఆర్. లక్ష్మి ,కె.వేణుగోపాల్,పి. బుజ్జి,ఎం. నరేంద్ర, చిన్న బాబు,హేమలత, రాధాకృష్ణ,మునిరాజా,కె ఆర్.సుబ్రహ్మణ్యం, రవి, మోహన్ నాయుడు, ప్రసన్న, సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య ఉదయ్ కేవైరాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తోనే అభివృద్ధి సాధ్యం

**-మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం తోనే - భివృద్ధికి అడుగులు సాధ్యంలి**

**- తేదేపా నాయకులు వైద్యులు దార అంకయ్యాలి**



**ఓజిలి, మేజర్ న్యూస్:** సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం తోనే నియోజకవర్గ అభివృద్ధి, ఓజిలి మండల అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైద్యులు దార అంకయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా సేవకుడు, జనం మెచ్చిన నాయకుడు నిత్యం జనం గురించి ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి పరితపించే నాయకుడు, నమ్మిన ప్రజల కోసం పరిమితులు లేకుండా పని చేసే మంచి మనసున్న మహారాజు మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం అని ప్రజా సమస్యలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందించే విషయంలో మంచి పట్టు, అపార రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎంపీ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సారాధ్యంలో ఓజిలి మండల అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన అన్నారు. అన్నా క్యాంటీన్లు ఏర్పాటు పేదలకు ఒక వరమని, ధరలు పెరిగినా సీఎం చంద్రబాబునాయుడు రూ.5కే మళ్లీ ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుబట్టి రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికి అభివృద్ధిపై ముందుకెళ్లడం సంతోషకరమన్నారు. నాలుగు నెలల పాలనలో అభివృద్ధి సీఎం నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని ఆయన అన్నారు.సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధి మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవలసుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ తోని సాధ్యమని ఆయన అన్నారు. నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని ఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.ప్రజలు మెచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు నాలుగు నెలల పాలనలో ఉందని కొనియాడారు.పేదల ముఖాల్లో ఆనందం కోసమే సీఎం పింఛన పెంపుతో పాటు అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5లకే భోజనం పెడుతూ మూడు పూటలు కడపులు నింపుతున్నారన్నారు.

# డ్రోన్ ద్వారా శానిటేషన్ పనులు పరిశీలన

**శాంతిపురం మేజర్‌న్యూస్:** డ్రోన్ ద్వారా శానిటేషన్ పనులను కెనమాకులపల్లి గ్రామ పంచాయతీలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్ పరిశీలించారు. పరిశీలన అనంతరం డ్రోన్ ద్వారా అందిన సమాచారం ప్రకారం ఎక్కడైతే అపరిశుభ్రంగా ఉందో ఆ యొక్క ప్రదేశాలను ఫోటో షాట్ చేసి సంబంధిత పంచాయతి కార్యదర్శికి పంపించి వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ డ్రోన్ ద్వారా చేపడతామని తద్వారా సమయం ఆదా అవుతుందని మరియు వెంటనే సదరు పనులు పూర్తి చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.పి.ఆర్.కుమార్ ఈ ఓ పి ఆర్ డి రవి నాయక్, కెనమాకులపల్లి సర్పంచ్ జయరాం, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, పంచాయతి కార్యదర్శి అశ్వత్ నారాయణ, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విపత్తులో సాయంపై విద్యార్థులకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల, ఇండియన్ యూత్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు విపత్తులో సాయంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా యూత్ రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రెడ్ క్రాస్




సంస్థకు సంబంధించిన విధివిధానాలు ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. విపత్తు సమయంలో బాధితుల అవసరాలకు ఎలా ఉపయోగపడాలో అన్న విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా యూత్ రెడ్ క్రాస్ సంస్థ సెక్రటరీ ప్రతీత్, ట్రెజరర్ సుబ్బారావు, ఎం.సీ. మెంబర్ సుదీర్, కళాశాల స్టూడెంట్ కౌన్సిల్ ఇన్చార్జ డా.బి.జ్యోతి, కళాశాల యూత్ రెడ్ క్రాస్ కో–ఆర్డినేటర్ డా.వి.లక్ష్మి, మెంబర్ డా. జి.లక్ష్మి సంధ్య, అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

## గేట్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సీడ్‌ఆఫ్,డిఆర్‌డిఎ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని గేట్ డిగ్రీ కళాశాల నందు 29 మంగళవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించబడును. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన కోల్మాన్ మాన్ సర్వీసెస్, ముత్తూట్ గ్రూప్, జస్ట్ డయల్, అపోలో ఫార్మసీ, ఎక్సెస్ బ్యాంక్ బ్యాంక్ మొదలగు కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. విద్యార్హతలు: పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణ అయిన యువతీ యువకులు అర్హులు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్‌కార్డు జిరాక్స్, విద్యార్హత సంబందించిన సర్టిఫికెట్స్ జిరాక్స్, బయోడేటా ఫామ్‌తో పాటు క్రింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆర్ లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి డా టి వెంకటేశ్వర్లు, చైర్మన్, గేట్ డిగ్రీ కళాశాల వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరములకు 8143576866 మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు.

## ఫెన్సింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

**యదమరి, మేజర్‌న్యూస్:** ఫెన్సింగ్ పోటీల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన



యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అభినందించారు. శనివారం సాయంత్రం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలో లిపూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ నివాసంలో ఫెన్సింగ్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిసారు. వీరిని ఎమ్మెల్యే మురళీమోహన్ అభినందించి, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈనెల 19, 20, 21 తేదీల్లో నంద్యాల్లో జరిగిన 68 వ రాష్ట్ర స్థాయి పాఠశాల విద్యా సమఖ్య ఆధ్వర్యంలో అండర్ 17 బాలురు, బాలికల ఫెన్సింగ్ పోటీలు జరిగింది. ఇందుల్లో ఇండిజువల్ ఇప్పి విభాగంలో యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని యుగభారతీ, ఫాయిల్ విభాగంలో మానసలు సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. ఇదే విధంగా అండర్ 14 బాలికల విభాగంలో కమల్ ఫాతిమా సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. టీం ఈవెంట్ ఇప్పి విభాగంలో మోనీషా, యుగభారతీలు గోల్డ్ మెడల్ సాధించగా, షాయల్ విభాగంలో మానస, ధరణీ సిల్వర్ మెడల్ సాధించారు. సాబర్ విభాగంలో ఫాతిమా ఫిర్దోస్ సిల్వర్ మెడల్ సాధించారు. ఇక బాలురు విభాగంలో యాశ్వంత్ బ్రాంజ్ మెడల్, సాబర్ విభాగంలో నంద కిషోర్ బ్రాంజ్ మెడల్ సాధించగా, అండర్ 14 ఇప్పి విభాగంలో కమల్ ఫాతిమా సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.గిరిరాజా, పిడిలు రవి, హరికృష్ణ, దాము, ఉపాధ్యాయులు కృష్ణరెడ్డి, వెంకటరమణలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పొదుపు సంఘాల మహిళలు స్వశక్తితో ఎదగాలని మహిళా సాధికారత సాధించాలని సుళ్ళూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చేతి కలలను ప్రోత్సహిస్తూ వారు జీవనోపాధిని పెంచుకోవాలని ముఖ్య ఉద్దేశంతో ఆంధ్ర



రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రోత్సాహం అందిస్తుందని నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుళ్ళూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషాలు పాల్గొని పలు రకాల చేతి కళలతో ఏర్పాటు చేసిన వస్తువులను, వస్త్రాలను సందర్శించారు. వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మొదటి నుంచీ సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## రూ.100లతో రూ.5లక్షలు ప్రమాద భీమా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు కాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఐదు లక్షలు ప్రమాద బీమా పొందవచ్చని. పేద కుటుంబంలో విద్యా వైద్యం కొరకు ఆర్థిక సహాయం పొందవచ్చని ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేసుకోగలరని తెలిపారు. అదేవిధంగా కొంతమంది నియోజకవర్గంలో వైసీపీ నాయకులు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీని ఓడించడానికి కృషి చేసిన వారు టిడిపి సభ్యత్వ నమోదు సందర్భంగా ఆన్లైన్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకుని సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసుకుంటూ.. మేము టీడీపీ అని అధికారులను. ప్రజలను. కార్యకర్తలు నాయకులను తప్పుదోవ పట్టించడానికి చేస్తున్నాయి. ఈ వ్యవహారాన్ని ప్రజలు అందరూ గమనిస్తున్నారని దీనిపై జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు. నియోజవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. వెంటనే అటువంటి వారిని గుర్తించి వారి సభ్యత్వాన్ని రద్దుపరిచి వారిపై తగుచర్యలు తీసుకోగలరని తెలిపారు. వైసిపి ఆడుతున్న నాటకంలో భాగంగా తెలుగుదేశం సభ్యత్వం



ఉంది అని చెప్పి వైసీపీ నాయకులు వారి ఇసుక అక్రమ రవాణా. మద్యం. భూ కుంభకోణాలలో నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తూ తెలుగుదేశం పార్టీకి అవినీతి మరక పూయడానికి ప్రయత్నిస్తున్న ఈ వైసీపీ నాయకులు గురించి వైసీపీ అధిష్టానం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్. చెంచయ్య నాయుడు. కిట్టు. జయప్రకాశ్. గుత్త విజయ్. సునీల్. మని. మునిరజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 402 పడకలతో అప్ గ్రేడవుతున్న సియంసి ఆసుపత్రిలో పనులను వేగవంతం చేయండి

**ఉద్యోగ, ఉపాధి కల్పనలో చిత్తూరు పార్లమెంటు నిరుద్యోగ యువతకు ప్రాధాన్యతను కల్పించండి.**
**ఏపీ. సీఎం చంద్రబాబు ఆశయాన్ని నిలబెట్టండి**
**ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో 120 పడకల ఆసుపత్రి స్థాయి నుంచి 402 పడకల బోధనాసుపత్రిగా అప్ గ్రేడ్ అవుతున్న సీఎంసి ఆసుపత్రిలో పనులను వేగవంతం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్.. ఆ ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. చిత్తూరు సమీపంలోని చీలాపల్లి సియంసి ఆసుపత్రిని శనివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్ మనోహర్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, పార్లమెంటు జిల్లా ప్రధానకార్యదర్శి కోదండయాదవ్, టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్, గుడిపాల టిడిపి మండలాధ్య క్షుడు సుబ్బానాయుడు, పార్టీ శ్రేణులతో కలిసి సందర్శిం చారు. అనంతరం వారు క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ డైరెక్టర్ ఉదయ్, పి.ఆర్.ఓ ప్రిన్స్‌తో సమావేశమయ్యారు. ఏ.పి సి.యం. చంద్రబాబు నాయుడు సహకారంతో అజీమ్ ప్రేమ్జి ఫౌండేషన్ వారు ప్రధానంగా వెనుకబడిన వారికి విలువ ఆధారిత ఆరోగ్య సంరక్షణ, వైద్యవిద్యను అందించడానికి, అజీమ్ ప్రేమజీ ఫౌండేషన్తో భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారనీ, సిఎంసి ఆసుపత్రికి రూ.500కోట్ల గ్రాంట్ను మంజూరు చేసారనీ గుర్తు చేశారు. వేలూరు, చిత్తూరు క్యాంపస్‌లు అభివృద్ధి చెందాలన్నదే దీని ముఖ్య ఉద్దేశమ న్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా సిఎంసి యాజమాన్యం చర్యలు చేపట్టాలని సూచించారు. అదే సమయంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో చిత్తూరు పార్లమెంటు నిరుద్యోగ యువతకు ప్రాధాన్యతను కల్పించి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పాన్ని నెరవేర్చాలని వారికి తెలియజేశారు.

## ఎస్వీ గోశాల తనిఖీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోశాలను శనివారం సాయంత్రం టీటీడీ ఈవో జె.శ్యామలరావు జేఈఓ గౌతమితో కలిసి తనిఖీ చేశారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్ లో గోసంరక్షణ శాల డైరెక్టర్ డాక్టర్ హరినాథ రెడ్డి గోశాల కార్యాకలాపాల పై వివరంగా పీపీటీ ఇచ్చారు. మొత్తం ఐదు గోశాలలోని పశువుల సంఖ్య, దాణా మిక్సింగ్ ప్లాంటు, అగరబత్తిల యూనిట్, నెయ్యి ట్యాంకర్లు, గుడికో గోమాత వంటి కార్యాకలాపాలను ఈవో సమీక్షించారు. అనంతరం ఎస్వీ గోశాల కు చేరుకుని నెయ్యి ప్లాంటు, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, దాణా మిక్సింగ్ యూనిట్, అగరబత్తిల యూనిట్ లో చేపట్టిన ప్రోజెక్టులను పరిశీలించి నాణ్యత మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ శ్రీ సత్య నారాయణ, ఎస్ఈలు జగదీశ్వర్ రెడ్డి, మనోహరం, వెంకటేశ్వరులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబంపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం పెద్ద చెల్లారగుంట పంచాయతీ తాతిరెడ్డిపల్లి గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని పలమనేరు జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, శివన్న డిమాండ్ చేశారు. శనివారం పలమనేరులోని కార్యాలయంలో గుర్రం సుబ్రమణ్యం అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ దళిత కుటుంబానికి చెందిన సర్వేనెంబర్ 174/2 లో విస్తీర్ణం 1.24సెంట్లు పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిని సాగు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే వారని తెలిపారు. సదరు భూమి కోసం దళితులు అనేక పర్యాయాలు తహసిల్దార్ కార్యాలయానికి తిరిగినా ప్రయోజనంలేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా రెవిన్యూ అధికారులలో చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రెవెన్యూ అధికారులకు డబ్బు, పలుకబడితో దళితులు సాగు చేసుకుంటున్నాభూమిని తనకు అనుకూలమైన వారి పేరు మీద పాసుబుక్కులు చేయడం సరికాదన్నారు. మహిళలుపై పైశాచికంగా దాడిచేసి జెసిబి తో తొక్కించాలని ప్రయత్నం చేయడం చూస్తుంటే ఇదంతా రెవిన్యూ అధికారుల వైఫల్యాల వలనే దాడులు జరుగుతున్నాయననే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి అవినీతితో అడ్డదారుల్లో మంజూరు చేసిన పాస్ బుక్కులను రద్దుచేసి, భూమిని దళిత కుటుంబానికి అప్పజెప్పాలని లేనిపక్షంలో రెవిన్యూ అధికారుల ఆగడాలను ఎండ కడతామన్నారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ, భూదేవి, ఆనంద్, వెంకటేష్, వెంకటరమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

